11.4.63

ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 7400.
Office — 72244

ఉదయం ★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

110581

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ కి	4-00
100 అం॥ 12 నెలలు	,,	3-00
కంటునీలు టెండరు కోరు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 3 సంచిక 187 * సికిందరాబాద్ 11-4-1963 గురువారం * 6 పేజీలు 7 నయా పైసలు

ఖాళీచేసిన ప్రాంతాలకు సేనలు పంపితే త్రిప్పికొడతామని చౌ ఎన్-లై బెదరింపు

కరాచీ ఏప్రిల్ 10 (రాయిటర్)

సరిహద్దు ప్రాంతాలలోకి ఇండియా సేనలను పంపినట్టయితే చైనా "త్రిప్పికొట్టగలదని" చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై అన్నట్టు వేడెక్కడ తెలిసినది.

చౌ ఎన్-లై ఆవిధంగా అన్నట్టు పాకిస్తాన్ ఆబ్సర్వేటర్ న్యూస్ చీఫ్ రిపోర్టర్ శ్రీ సర్దార్ అలీ ఖురేషి చెప్పారు. గత రెండేళ్ళలో చౌ ఎన్-లై ఇంటర్ వ్యూ చేసిన విదేశ జర్నలిస్టు ఈయన ఒక్కడే.

మార్చి 31వ తేదీనాడు శ్రీ ఖురేషి చౌ ఎన్-లైని మూడు గంటల పేపు ఇంటర్ వ్యూ చేశారు.

"ఏకూటమిలోను చేరని ఇండియా పాశ్చాత్య కూటమిలో పక్షురాలై పోయింది" అని చౌ ఎన్-లై అన్నట్టు శ్రీ ఖురేషి చెప్పారు. అయూబ్ ఖాన్ నాయకత్వంలో పాకిస్తాన్ చైనాపట్ల స్నేహ భావాన్ని ప్రదర్శిస్తున్నదని, ద్వేష భావాన్నిదాచి రుజువైనదని ఆయనఅన్నారట. ఆసియా దేశాలు చైనాకు సన్నిహితమవుతున్నాయని, అమెరికాతో రోజు రోజుకీ ఎక్కువగా సంబంధాలు పెట్టుకొంటున్న భారతదేశానికి దూరమవుతున్నాయని ఇది సూచిస్తున్నదని ఆయన అన్నారట.

భారత చైనా సరిహద్దు వివాదంలో ప్రస్తుతం అట్టే ఉద్రిక్తత ఏమీ లేదని చౌ అన్నారు.

అయితే గత నవంబర్ నాటి ఏకపక్ష యుద్ధవిరమణ అనంతరం చైనా ఖాళీ చేసిన ప్రాంతాలలోకి ఇండియా సేనలను పంపించినట్టయితే "త్రిప్పికొట్టగలమ"ని ఆయన హెచ్చరించారు.

బ్రిటన్ జపాన్‌లవైఖరి

చైనావట్ల కమ్యూనిస్టేతర దేశాల వైఖరి మారుతున్న దనడానికి చౌ ఎన్-లై బ్రిటన్ జపాన్‌లను ఉదహరించారట

"ఏకాకి" అవుతున్నది చైనాకాదు ఇండియాయేనని చౌ అన్నారు.

అమెరికా సహాయంకోసం చేస్తున్న గోలేనట

తన రాజ్యవిస్తరణ కాంక్షను తీర్చుకోడానికై అమెరికా నుండి ఇతోధిక ఆర్థిక సైనిక సహాయం సంపాదించడానికే ఇండియా చైనా భారత సరిహద్దు వివాదాన్ని గోరంతలు కొండంతలుగా చేసి చెబుతున్నదని చౌ ఎన్-లై అన్నారు.

ఇండియా విధానంవల్ల అమెరికా ఆసియాలోకి చొచ్చుకునివచ్చు, తన దురాక్రమణ దాహాన్ని తీర్చుకోవడానికి యత్నించి యావదాసియా ప్రజలను మహా సంగ్రామంలో పడవేయగలదని ఆయన అన్నారట.

ఆసియా భవిష్యత్తు, అభివృద్ధి అమెరికా ఈ ప్రాంతంలోనుండి నిష్క్రమించడంపై ఆధారపడి ఉన్నాయని అయితే ఇండియా ఇందుకు విరుద్ధమైన విధానాన్ని అవలంభిస్తున్నదని చౌ ఎన్ లై అన్నారట.

తమమిత్రులు పెరుగుతారని ఆశాభావం

పాకిస్తాన్‌లో సరిహద్దు ఒడంబడికకుదుర్చుకోవడంతో చైనాకు రోజు రోజుకీ మిత్రులు పెరుగుతారని ఇండియాయే కర్తగా ఏకాకి అయిపోగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు.

ఏకూటమికి చేరని దేశాల మరో సమావేశం జరపవలసిన "ఇప్పుడు యత్నాలు జరుగుతున్నాయని" అంటూ ఇండియా మార్కు "ఏకూటమిలో చేర"ని విధానంఅంటే అమెరికాకు ఇష్టమని యుగోస్లావియా, ఇండియా దానిలో పశ్చిమ దేశాలని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

సంప్రదింపులకు సిద్ధమే

చైనా ఏకపక్షంగా చైనా సంప్రదింపులు ప్రారంభించడానికి సిద్ధంగాఉన్నదని ఇండియాయే అందుకు అంగీకరించడంలేదని ఆయన అన్నారు.

మేము కూడా వేచిఉండడానికి సిద్ధమే, ఇండియా కూడా వేచి ఉన్నట్టయితే ఉభయ దేశాల మధ్య నొలంబో రాజ్యాలు సంప్రదింపులు

(మిగతా 6వ పేజీలో)

సరిహద్దు వివాదంపై సుకర్ణోకు ప్రధాని నెహ్రూనుండి లేఖ

జకార్తా ఏప్రిల్ 10 (రాయిటర్)

జావీ దీవిలో ఈ మధ్య కూలం పోవికి గురి అయిన ప్రాంతాలలో పర్యటించి వచ్చిన వెంటనే ఇండోనీషియా ప్రెసిడెంట్ సుకర్ణోకు ప్రధాని నెహ్రూ వద్దనుండి వచ్చిన లేఖను అందజేశారు.

విదేశాంగశాఖలో విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రెసిడెంట్‌కు తలుపుకొని ఆయనకు శ్రీ నెహ్రూ ఇచ్చిన లేఖను అందజేశారు.

ఈ లేఖ సరిహద్దు వివాదానికి సంబంధించినదా తత్సంబంధిత డాక్టర్ సుబాంద్రియో అన్నారు.

లేఖలో అంశాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

నిర్బంధంలో ఉన్న కమ్యూనిస్టు సభ్యుడు ఆస్పత్రికి తరలింపు

హైదరాబాదు ఏప్రిల్ 10 (ఎ. యస్. యస్.)

భారత రక్షణ విజ్ఞప్తులకు కింద నిర్బంధంలో ఉన్న శ్రీ ఉద్దండరాయం కమ్యూనిస్టు, రక్తపోటు వల్ల హఠాత్తుగా అస్వస్థుడయ్యాడని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యుడు ఈ విషయాన్ని ప్రకటించారు

నగరంలో నీటిసరఫరా అసంతృప్తికరం: కార్పొరేటర్ల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు. ఏప్రిల్ 10

నగరంలో నీటి సరఫరా పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నదని నగర మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో సభ్యులు నేడు విమర్శించారు.

వాటర్ వర్క్స్ శాఖను పర్యవేక్షిస్తున్నట్టు తక్షణమే కార్పొరేషన్ టీమలో వారిని అన్ని జోనల్ సభ్యులూ అభ్యర్థించారు సమృద్ధిగా నీటిని సరఫరాచేసే నగర ప్రజలు మాకు ఉపయోగించుకునే నీటిపై పన్ను పెంచినా చెల్లించడానికి సంకోచించరని వారుఅన్నారు.

వాటర్ వర్క్స్‌శాఖ వైఖరి

వాటర్ వర్క్స్‌శాఖను కార్పొరేషన్ టీమలో వారినే ప్రభుత్వ అభిప్రాయం దృష్ట్యా వాటర్ వర్క్స్‌శాఖ వైఖరిపై కమిషనర్ నివేదికను వచ్చే ఇంతకు పూర్వం గంటసేపు చర్చించింది

దీనిని సమగ్రంగా పరిశీలించినిపేదిక అందజేయవలసినదని స్థాయి సంఘానికి సంపారు.

ప్రభుత్వ వైఖరిపట్ల సభ్యుల విచారం

వాటర్ వర్క్స్‌శాఖపై ఇంతకు పూర్వం పర్యవేక్షణ తామవ్యయ పరచినదు 100 లక్షలమా కార్పొరేషన్ తమకు తిరిగి చెల్లించాలని ప్రభుత్వం పట్టుపట్టడం పట్ల సభ్యులు విచారం వ్యక్తం చేశారు వాటర్ వర్క్స్‌శాఖను కార్పొరేషన్‌కు తానుగా అప్పగించి నగర ప్రజలపట్ల ప్రభుత్వం తనబాధ్యత

(మిగతా 6వ పేజీలో)

దిగువసీలేరు జల విద్యుచ్ఛక్తి పథకంపై పరిశీలన సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 10

రు. 12 కోట్ల వ్యయంతో అమలు పరచదలచిన దిగువసీలేరు జల విద్యుచ్ఛక్తి పథకంపై పరిశీలన పూర్తి అయినట్టు నేడు ఇక్కడకు తెలియ వచ్చింది ఈ పథకంక్రింద 270 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఈ పథకంపై తయారైన నివేదికను ప్రస్తుతం డాక్టరు కె. ఎల్. రావు పరిశీలిస్తున్నారు కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్‌కు ఈ నివేదికను పంపుతారు.

ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందంవల్ల సీలేరు జలాలను దిగువ ప్రాంతంలో రాష్ట్రం వినియోగించుకోవచ్చు.

న్యూయార్క్ పట్టి

పూర్వంతర ధర	34-[illegible]
ముగింపు ధర	34-10

రైలుపై నాగాల కాల్పులు: ఆరుగురి మృతి

గౌహాటీ. ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

ఈశాన్య సరిహద్దు రైల్వే మారిమానీ-బుమ్‌దింగ్ సెక్షన్‌లో ఒక ప్యాసింజరు రైలుపై నాగా తిరుగుబాటుదారులు గతరాత్రి కాల్పులు జరిపిన ఫలితంగా ఆరుగురు మరణించారు. 27 మంది గాయపడ్డారు. అని నేడు ఇక్కడ అధికార పూర్వకంగా విడుదల చేసిన పత్రికా ప్రకటన వల్ల తెలుస్తున్నది.

కాల్పులకుముందు రైలుమార్గంమీద దాదాపు 155 అడుగులమేరకు పెద్ద పేలుడుజరిగింది. వెంటనే ఇంజన్ దాని వెనుకఉన్న మూడుపెట్టెలు తలక్రిందైనవి నాలుగవపెట్ట పట్టాలమీదనుండి అవతలకుపడ్డది.

ఈశాన్య సరిహద్దు రైల్వే అధికారులు విడుదల చేసిన ఈ పత్రికటనలో రెలు మార్గానికి ఎడమ వైపుగా పేలుడు సంభవించిన వెంటనే నాగా తిరుగుబాటు దారులు కాల్పులను సాగించారని. తత్ఫలితంగా గాయపడిన 27 మందిలోను 23 మందిని వేటి తెప్పించారు ఝూమునలుమ్ దింగి రైల్వే ఆస్పత్రిలో చికిత్సనిమిత్తమని తెలిసిన ఐదుగురికి ప్రమాదంజరిగిన స్థలంలో ప్రథమ చికిత్స చేసారని తెలుస్తున్నది.

ప్రమాదవార్త తెలిసిన వెంటనే, అక్కడకు సివిల్, రైల్వే మిలిటరీ వైద్యులను ఉరికించారు.

అరబ్ సమాఖ్య స్థాపనకు అంగీకారం

లండన్, ఏప్రిల్ 10 (రాయిటర్)

ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇరాక్, సిరియా కలిసి ఒక సమాఖ్యగా ఏర్పడడానికి అనిఅంగీకారం కుదిరినట్లుకైరో రేడియో తెలిపినది ఈ నూతన సమాఖ్య కు కైరో రాజధాని గాను, ఈజిప్టు ఇరాక్, సిరియా మూడు జిల్లాలుగాను ఉంటాయి.

ఈ రాజ్యానికి అంతటికీ ఒకే శాసనం ఉమ్మడి పౌరసత్వం ఉంటాయి

భారత రైల్వేలకు జపాన్ ఎలక్ట్రికల్ రైలింజన్లు

టోక్యో ఏప్రిల్ 10 (రాయిటర్)

భారత రైల్వేలకు మూడు కోటి అమెరికన్ డాలర్లు విలువకలిగే 45 ఎలక్ట్రిక్ రైలింజన్లను సరఫరా చేయడానికి మూడు జపనీస్ సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు ప్రముఖ భారీ విద్యుత్పరికరాల ఉత్పత్తిసంస్థ హిటాచీలిమిటెడ్ నేడు వెల్లడించినది

అంతర్జాతీయ టెండర్ల పరిశీలనలో ఈ కంపెనీల టెండర్లు ఎన్నికచేయబడినాయని హిటాచి తెలిపినది.

భారత యుద్ధ ఖైదీల విడుదల 15వ తేదీకి వాయిదా

పెకింగ్, ఏప్రిల్ 10 (రాయిటర్)

సరిహద్దు పోరాటంలో పట్టుబడిన భారత యుద్ధ ఖైదీలలో 600 మందిని ఈ నెల 15, 17 తేదీలలో టిబెట్ సరిహద్దులలో అప్పగించడం జరుగుతుందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించినది

ఈ పోరాటంలో పట్టుపడిన 3,213 మంది యుద్ధ ఖైదీలను యావన్మందిని విడుదల చేస్తామని చైనా లోగడ వాగ్దానం చేసిన విషయం పాఠకులకు విదితమే.

అస్వస్థులైన లేక గాయపడిన 27 మందితోసహా 467 మంది భారతీయులను ఈనెల 15న తేదీన చాంగ్ కిసుమకు ఉత్తరాన అప్పగిస్తామని భారత రెడ్‌క్రాస్ సంస్థకు చైనా రెడ్‌క్రాస్ సంస్థ తెలిపినట్టు వార్తా సంస్థ పత్రికటించింది.

ఆ తరువాత రెండు రోజులకు మరి 187 మందిని బతికుంగ్ వద్ద విడుదల చేయడంజరుగుతుందని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి ఈ ఏర్పాట్లగురించి చెప్పాలేదాంగశాఖ తెలిపినట్టుకూడా ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

ఇండియన్ రెడ్‌క్రాస్‌కు వర్తమానం లేదు

భారత యుద్ధ ఖైదీలను ఈ నెల 15, 17 తేదీలలో అప్పగిస్తామని పేర్కొంటూ చైనా రెడ్‌క్రాస్ సంస్థ వార్తనినదన్న లేఖ ఇండియన్ రెడ్‌క్రాస్‌కు ఇంతవరకూ చేరలేదని భారత్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి అన్నారు

13 వ తేదీన చైనా నిర్బంధితుల తొలిజట్టు స్వదేశ పయనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (యు.ఎస్.ఐ.)

స్వదేశానికి వెళ్ళేనిమిత్తం 900 మంది. గల చైనా నిర్బంధితుల తొలి జట్టు మద్రాస్ పయనమైవట్టు నేడు ఇక్కడ తెలియ వచ్చింది.

ఈ నిర్బంధితులను తీసుకువెళ్ళే నిమిత్తం చైనా ఒక పోకను ఇక్కడకు పంపింది.

చైనా సరిహద్దుపై జరిపినప్పుడు గత అక్టోబరులో సమారు రెండువేల మంది ఇండియులను భారత ప్రభుత్వం నిర్బంధించింది. రాజస్థాన్‌లో దేవ్‌లీ శిబిరంలో వీరిని ఉంచారు.

నిర్బంధితుల తొలి జట్టు ఈ నెల 13 వ తేదీన మద్రాస్ నుండి పయనమవవచ్చని తెలియవచ్చింది.

ఈ నెల ఉత్తరార్థంలో 600 మంది గల రెండవ జట్టు కూడా చైనా పయనమవుతుంది. వారిని తొలి వెళ్ళే నిమిత్తం చైనా మరో పోక పంపుతుంది

నిర్బంధితులలో 400 మంది భారత దేశం వదలి వెళ్ళడానికి సమ్మతించలేదని, నిర్బంధ శిబిరంలోనే ఉండడానికి ఇష్టపడారని తెలుస్తున్నది.

నిర్బంధితులనందరిని జాగ్రత్తగా పరిశీలించి ఎవరివల్ల ప్రమాదం దేశ భద్రతకు భంగం కలగదని భావించబడు జరుగుతుందో వారిని విడుదల చేయాలని భారత ప్రభుత్వం లోగడ ప్రకటించింది.

జార్స్ మైదానానికి అవతార్ సింగ్ పయనం

వియెన్నా, ఏప్రిల్ 10

ప్రత్యర్థి వర్గాలమధ్య ఉద్రిక్తతను ఉపశమింపచేయడానికై లావోస్ వ్యవహారాల అంతర్జాతీయ సంఘం సభ్యులు శ్రీ అవతార్ సింగ్ (చైర్మన్) శ్రీ నూరెక్, శ్రీ పాల్ బిడ్జ్ నేడు ఉదయం జార్స్ మైదానానికి బయలు దేరి వెళ్ళారు.

లావోస్ తాటస్థ్య పరిరక్షణ అవసరం

సీటోరాజ్యాల పునరుద్ఘాటన

పారిస్ ఏప్రిల్ 10

లావోస్. తాటస్థ్యస్వాతంత్ర్యాలను పరిరక్షించడం అవశ్యకమని పునరుద్ఘాటిస్తూ సీటో సభ్యరాజ్యాలు నేడొక ప్రకటన జేసాయి.

జార్స్ మైదానంలో ఇరువర్గాల పోరాటం

వియన్నా ప్రెస్. ఏప్రిల్ 10 (ఎ యఫ్ పి)

జార్స్ మైదానంలో నేటిసాయింత్రం వరకూ యింకా శతఘ్ని కాల్పులు కొనసాగుతూనేఉన్నట్టు అధికారవర్గాల నుండి వార్తలు వస్తున్నవి.

ఎట్వింగ్ ఖవాంగ్ నుండి బయలుదేరిన తటస్థవర్గాల సాయుధుడు జనరల్ కాంగ్ లీ ఆధ్వర్యాన వస్తున్న టాంకు దళాలు యింతవరకూ జార్స్ మైదానం చేరుకోలేదు.

జార్స్ మైదానం వద్దకు టాంక్ దళాలు చేరకోవడానికి వీలుగా తటస్థ వర్గానికి చెందిన సైనికులు మొదట శతఘ్ని దళాలను ఉపయోగించినట్లు వారు తెలిపారు.

ఈలోగా లావోస్ అంతర్జాతీయ కంట్రోల్ కమిషను జార్స్ మైదానం నుండి నేటి సాయంత్రం ఇక్కడకు చేరుకొని వెంటనే తటస్థవర్గ సాయుధుడు నౌవన్నఖామాను కలుసుకునేందుకు వెళ్ళారు

పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నదని కమిషను అధ్యక్షుడు శ్రీ అవతార్ సింగ్ పత్రికా విలేకరులతో అన్నారు

ఇండియా కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

లావోస్‌లో పరిస్థితిని సరిదిద్దడానికి ఇండియా తన యత్నాలను కొనసాగిస్తున్నది

కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ కె. డి.

(మిగతా 6వ పేజీలో)

లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గ ఎన్నికపై ఎఐసిసి విచారణ: కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10

కాంగ్రెస్ వాదులు పార్టీకోసం నిధులు ప్రోగుచేసే విషయమై కాంగ్రెస్ కార్యవర్గం ఒక విధానాన్ని రూపొందించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు జగిత్యాల, జడ్చర్ల నియోజక వర్గాలలో 10 రోజుల పర్యటన కార్యక్రమంపై నేడు ఇక్కడికి వచ్చారు.

పై రెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం సాగించడమేగాక తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో పర్యటిస్తానని కూడా శ్రీ సంజీవయ్య నేడిక్కడ పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ కోసం చందాలు పోగుచేసే విషయమై శ్రీ మహావీర్ త్యాగి ప్రతిపాదించగలరని నోటీసు ఇచ్చిన అనధికార తీర్మానాన్ని కార్యవర్గం స్వీకరించిందని వచ్చినమాటే

కాంగ్రెస్ వాదులు పార్టీకోసం నిధులు ప్రోగుచేసే విషయమై కాంగ్రెస్ కార్యవర్గం ఒక విధానాన్ని రూపొందించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు జగిత్యాల, జడ్చర్ల నియోజక వర్గాలలో 10 రోజుల పర్యటన కార్యక్రమంపై నేడు ఇక్కడికి వచ్చారు.

పై రెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం సాగించడమేగాక తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో పర్యటిస్తానని కూడా శ్రీ సంజీవయ్య నేడిక్కడ పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రకటించారు.

రాష్ట్ర అసెంబ్లీ పార్టీ కార్యవర్గం ఎన్నిక వివాదం పరిశీలన

ఆంధ్రప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక సందర్భంలో అనుసరించ బడిన పద్ధతి పట్ల ఇరవై మందికి పైగా అసంతృప్తి వ్యక్తం అయ్యిందనే విషయం గురించి పి.సి.సి. విచారణ జరపవలసి గలదని శ్రీ సంజీవయ్య ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

పార్టీ విషయాలలో అనేక లోపాలున్నట్టు పేర్కొంటూ పి.సి.సి. కార్యదర్శులలో ఒకరు రాసినమదీర్ఘమైన ప్రకటన సమకూడాయనివిలయిన అన్నారు.

కార్యవర్గాన్ని నామినేట్ చేయాలనీ అధ్యక్షునికి శాసన పార్టీ వాయకులకి అధికారమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయబడిన పక్షంలో మాత్రమే ఆ పద్ధతిని అనుసరించ వచ్చునని ఒక్క సభ్యుడైనా అందుకు వ్యతిరేకత తెలియజేసే పక్షంలో ఎన్నిక జరిపించవలసిందే నని,

పక్షంగా పి.సి.సి. జరిపిన ఒక సభ్యుడు జారీ చేసినదని రాష్ట్రం

(మిగతా 6వ పేజీలో)

రామచంద్రాపురం కర్మాగార లో మార్పులపై విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

హైదరాబాదులో రామచంద్రాపురం వద్ద నిర్మించబడుతున్న భారీవిద్యుత్ కర్మాగారానికి సంబంధించిన పనులన్నీ పూర్తిఅయి నిర్మాణాన్ని ప్రారంభించిన అనంతరం ఫ్యాక్టరీలో ఉత్పత్తిజేసే యంత్రాల పరిమాణం విషయంలో ఇప్పుడు మార్పులు చేయడానికి గైకొన్న నిర్ణయంపట్ల అంచనాల కమిటీ తనఆశ్చర్యాన్ని వ్యక్తపరిచింది.

హైదరాబాదు వద్ద ఉత్పత్తిజేసే యంత్రాలఉత్పాదకశక్తి 128 మెగావాట్ల 60 మెగావాట్లకు మరి 100 మెగా వాట్లకు పెంచాలని ఇప్పుడు నిర్ణయించారు

ప్రాజెక్టును రూపొందించడంలో జాగ్రత్తగా వ్యవహరించి తొందరపడ్డదన్న విషయం స్పష్టమయిందని ఈ కమిటీ పేర్కొన్నది.

దీనివల్ల ఫ్యాక్టరీ సమూహానికి ఖర్చులో తిరిగి మార్పులుచేసూ కొత్త బ్లాక్ ప్లాంట్లను తయారుచేయడం ఫ్యాక్టరీ భవనాలకు పెద్ద పునాదులను తీయాల్సిన అవసరంకలుగవచ్చునని ఈ జాగ్రత్తగా నిర్మాణపు పని ప్రారంభించడంలో ఆలస్యంకలుగుతుందని అన్నారు

ఇంతకుపూర్వం నివేదికను రూపొందించడంలో జరిగినపొరపాట్లు, జాలసూచనలు నిష్ప్రయోజనం కావచ్చునని అన్నారు.

నేపాల్ రాజకీయాలు.

స్టేట్ కౌన్సిల్ అధ్యక్ష పదవికి డాక్టర్ కె.ఐ. సింగ్ నిరాకరణ

ఖాట్మాండూ, ఏప్రిల్ 10 (పి టి ఐ)

నేపాల్ స్టేట్ కౌన్సిల్ స్థాయీ సంఘం అధ్యక్ష పదవిని డాక్టర్ కె. ఐ. సింగ్ నిరాకరించారు.

నేడు మధ్యాహ్నం స్టేట్ హాలులో జరిగిన ప్రమాణస్వీకారోత్సవానికి డాక్టర్ సింగ్ హాజరు కాలేదు.

ఏప్రిల్ 2వ తేదీనాడు నేపాల్ రాజు మహేంద్ర నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచినప్పుడు స్టేట్ కౌన్సిల్ సభ్యులకు అధ్యక్షుడుగా డాక్టర్ సింగ్‌ను నామినేట్ చేశారు. అధ్యక్షుడికిమంత్రి హోదా కల్పించారు.

హోదానివయంలో పదవిపట్టిడాక్టర్ సింగ్ ఆ పదవిని నిరాకరించారు.

తర్వాత డాక్టర్ కె. ఐ. సింగ్ రాజీనామా ఇచ్చారని, ఆ రాజీనామాను రాజు అంగీకరించారని ఒక అధికార ప్రకటనలో తెలుపడినది.

బ్రిటిష్ సమాచార శాఖ డైరెక్టరుగా మైకేల్ స్కాట్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎస్.ఐ)

ప్రస్తుతం ఇండియాలో బ్రిటిష్ ఇన్ఫర్మేషన్ సర్వీసు డైరెక్టర్‌గా ఉన్న శ్రీ డొనాల్ కేల్ స్థానంలో కొత్త డైరెక్టర్ శ్రీ మైకేల్ స్కాట్ నియమితులైనారు.

మైసూర్ శాసన సభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

బెంగుళూరు ఏప్రిల్ 10 (పి.టి.ఐ)

ప్రభుత్వ పార్లమెంటరీ సెక్రటరీల జీతాల చెల్లింపుబిల్లు ప్రవేశ పెట్టినందుకు నిరసన తెలుపుతూ మైసూరుఅసెంబ్లీలో ఇద్దరు స్వతంత్రసభ్యులుతప్ప తక్కిన ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు.

వాకౌట్ చేయడానికి ముందు సభ్యులు హోరాహోరీ కోలాహలపూర్వకమైన నిర్మాణంతో కొంతసేపు ఘర్షణ పడారు.

ప్రతిపక్ష సభ్యులు సభలోలేనప్పుడు బిల్లును సభ ఆమోదించింది.

బిల్లును ఉపసంహరించు కొనాలన్న తమ అభ్యర్థనలను దోసిపుచ్చినందువల్ల "వాకౌట్" చేసున్నట్టు పి యస్ పి నాయకుడు శ్రీ వి శివప్ప తెలియ చేశారు.

పంచాంగం

గురువారం

11-4-1963

శ్రీ శోభకృత్ సంవత్సర చైత్ర బహుళ విదియ ఉదయం 11-17 వరకు పాడ్యమి ఉదయం 8-41 వరకు వర్జ్యం వగలు 25-58 మొదలు 4-48 వరకు తదియతిథి

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి ప్రీతి నూలు నుండి నూనెలు తేజి పొగాకు తేజి.

రైతులకు:- ఉదయం 8 గంటలలోపల నూతన పారంభములకు మంచిది తరువాత దినందిన కార్యాలు చూచుకొనవచ్చును

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు రాజకీయాలకు కొర్టు వ్యవహారాలకు, శుభకార్య నిర్ణయాలకు బంధు మిత్రులను కలుసుకొనుటకు పెట్టుబడులకు పెళ్ళుకు లేవకు ధనలాభముకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు:- 3-9-0

ఆంధ్రభూమి

గురువారం ఏప్రిల్ 11, 63

ఆర్థికాభివృద్ధిలో ఎగుడుదిగుడులు

కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వస్తు తహా వాస్తవికవాది సోషలిజమ్ వంటి రకరకాల "యిజాలను" చిలకపలుకుల వలె పల్లించకండా పర్యవసాన భవాలకు లౌకిక జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం యిచ్చి ఆర్థిక సమస్యలను గురించి ఆలోచిస్తారు. మొన్న ఆయన బొంబాయిలో పారిశ్రామికుల సమావేశంలో మాటాడుతూ. మన ప్రణాళికలు సజంగా విజయవంతం కావాలంటే రెండు ముఖ్య సమస్యలను పరిష్కరించాలన్నారు

మొదటిది: గ్రామీణ అభివృద్ధి పట్టణాల అభివృద్ధి సమాన నిష్పత్తిలో జరిగి ఉభయత్రా ఆర్థికాభివృద్ధి ఒకే స్థాయికి తీసుకురావడం; రెండు: దేశంలోని నీటి పారుదల సౌకర్యాలను సక్రమంగా వినియోగించి పెట్టుబడికి కిట్టుబాటైన మేరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం

శ్రీ పాటిల్ పైకి అనలేదు గాని. ఆయన ప్రసంగాన్ని శ్రద్ధగా పరికిస్తే— రెండింటిలోనూ యుద్ధప్రాతిపదికన మన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లేనని ఆయన భావన; అక్షరాలా నిజం. ఇరిగేషను పాజెక్టుల విషయంలో దేశం చాలా నష్టపడిందని ఆయన స్పష్టంగానే అన్నారు వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి భారీ ప్రాజెక్టులు నిర్మించాము యింకా నిర్మిస్తున్నాము పెట్టుబడి కోసం భారీ వడీలపైన అప్పు చేయవలసి వచ్చింది. పెట్టుబడికి తగిన ఫలితాన్ని వాజెక్టులు యివ్వలేదు. వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నందువల్ల నజలూ సరుతమూ బోలెడంత నష్టపడుతున్నదని పాటిల్ అన్నారు

భారీ పాజెక్టుల ఉద్దేశాలగురించి మొదటనుండీ గొప్ప గొప్ప దేవోలు వెలిబుచ్చారు. బాగా అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలలో ఒకానొక ఘట్టంలో భారీ పాజెక్టుల నిర్మాణం జరిగింది అంతటి స్థాయిలోనున్నవాళ్ళు ఆర్థిక వ్యవస్థ అప్పటికి పరిపక్వతకు చేరుకుంటుంది అక్కడ పరిస్థితులకూ మన పరిస్థితులకూ ఎక్కడా పోలిక లేదు ఇప్పుడు మనమున్న ఆర్థిక పరిణామ ఘట్టంలో భారీ పాజెక్టులపై కోట్ల కొద్దీ ధనం వెచ్చించి ఫలితాలకోసం యేళ్ళూ పూళ్ళూ ఎదురు చూడడంకన్న ముందు మనం ఇరిగేషను పట్ల శ్రద్ధ వహించి చిన్న చిన్నపాజెక్టులు కట్టి వ్యవసాయ సంపదా తర్వాత జాతీయ సంపదా పెరిగిన తర్వాత భారీ ప్రాజెక్టుల సంగతి ఆలోచించడం శ్రేయస్కరమని కొందరు ఆర్థిక, వ్యవసాయ నిపుణులన్నారు.

వాళ్ళ అంచనాలు పూర్తిగా నిరాధారమనికొట్టి వేయదగినవని కావని తరువాతి పరిణామాలు రుజువు చేసున్నాయి ఇప్పుడు శ్రీపాటిల్ కూడా అదేచుమించు అదే అభిప్రాయానికి వచ్చారు. ఉదాహరణగా నాగార్జున సాగర్ నిర్మాణాన్నే తీసుకుందాము కేంద్రం అంచనా రుణంపై వడ్డీ చెల్లించడానికే మనకు శక్తికి మించిన భారంగా ఉంది మార్చి 1963 వరకూ కేవల వడ్డీయే 5 కోట్ల రూపాయి వుకు దని రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నారు ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం ఖర్చు 140 కోట్లు అని అంచనా; 1970 నాటికి కాని పూర్తి కాదు. తరవాత గాని ఫలితాలు రావు

అమెరికా వంటి దేశంలో కూడా భారీ పాజెక్టుల నిర్మాణం ఎంత వరకూ నిజంగా లాభకరం అని యిప్పుడు పునరాలోచిస్తున్నారు. అతకన్న చిన్న చిన్న ప్రాజెక్టులు సద్యఃఫలితాలు నిచ్చి దీర్ఘకాలికంగా ఎక్కువ లాభాలనిస్తాయనే అభిప్రాయానికివస్తున్నారట.

ఏది ఏమైనా మన ప్రణాళికా సంఘ నిపుణులు శ్రద్ధగా ఆలోచించవలసిన సమస్య యిది వెనుకబడిన దేశాలలో "అభివృద్ధిపెట్టుబడి" ఖర్చులకూ, ప్రగతి దేశాలలో ఖర్చులకూ ఒకే సూత్రం వర్తించదు. అందులోనూ విదేశాల నుండి మనం విపరీతంగా అప్పులు చేస్తున్నాము అని తీర్చడానికి కనీసం 40 సంవత్సరాలు పడుతుంది. మన ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధమయే దెప్పుడు?

శ్రీ పాటిల్ పైచ్చరిస్తున్న రెండవ సమస్యగానీ ఆర్థికాభివృద్ధిస్థాణువుగా ఉండిపోయి పట్టణాలు మాత్రమే అభివృద్ధి చెందితే రాబోయే ప్రమాదం రెండు న్నర పంచవర్ష ప్రణాళికలు గడిచిపోయాయి. ఆర్థికాభివృద్ధి జరగలేదనలేము; ఎక్కువగానే జరిగింది కాని దాని ఫలితాలు గ్రామీణులకు అందలేదు పట్టణాలు అభివృద్ధి చెందాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందాయి జాతీయ సంపద హెచ్చింది కాని, ఆ సంపదలో భాగం పంచుకునే అదృష్టం అశేష గ్రామీణులకు కలగలేదు వాళ్ళ గొర్రెతోక బతుకులు అలాగే ఉన్నాయి. జాతీయాదాయం పెరిగినప్పటికీ: ధనవంతులు యింకా ధనవంతులవుతున్నారనీ పేదలు నిరుపేదలవుతున్నారనీ—ప్రధాని నెహ్రూ సైతం అంగీకరించి ఆందోళన చెందుతున్నారు.

నూటికి నుమారు యనభైమంది ఖేతలలో జీవిస్తున్నారు అంచేత పారిశ్రామికాభివృద్ధి పథకాలన్నీ గ్రామీణాభివృద్ధికి అనుగుణంగా జరగాలని శ్రీ పాటిల్ సూచిస్తున్నారు. పరిశ్రమలన్నీ పెద్ద నగరాలలో కేంద్రీకృతమైపోతే ప్రయోజనం లేదు. దేశంలో ఆరున్నర కోట్ల మంది వ్యవసాయదారులున్నారు. ముమ్మందుగా జరగవలసింది వ్యవసాయాభివృద్ధి అటుపిమ్మట వ్యవసాయ పైనా దాని అనుబంధ వృత్తులపైనా జీవించేవారి సంఖ్య తగ్గించి యితర వృత్తులలోకి తీసుకు రావడం. కేవలం భారీ పరిశ్రమలపై దృష్టి కేంద్రీకరించడంవల్ల గ్రామీణులకు సహాయం అందదు. పారిశ్రామిక వికేంద్రీకరణ జరిగితే తప్ప ఆర్థికాభివృద్ధి సమతుల్యంగా సరిచేదు. అప్పుడుగాని వ్యవసాయం అభివృద్ధి చెందదు. ఇదొక కీలకమైన సమస్య. వ్యవసాయ రంగం పట్టిష్టంగా ఉండి అభివృద్ధి చెందితేగాని పారిశ్రామిక ప్రగతిని కూడా సాధించడ అసాధ్యం.

ఈ సమస్యలన్నీ మనస్సులో పెట్టుకుని శ్రీ పాటిల్ ప్రసంగించారు ఆయన నాడి నిదానం పరియెనదే పట్టణాల ఆర్థికాభివృద్ధి సాయికి కలెలు వసేగాని పట్టణాలపై ఒత్తిడి తగడం అటుచి జాతీయాదాయాభివృద్ధి ఫలం అందరకూ దక్కడం అసాధ్యం ఈ మూల సమస్యలను ప్రణాళికా సంఘం ఆలోచించి తదనుగుణమైన మార్పులు ప్రణాళికలలో చేయవలసిన సమయం ఆసన్నమైంది

సారాసిన్‌కు తిరిగి సీటో కార్యదర్శి పదవి

పారిస్, ఏప్రిల్ 10

థాయ్‌లాండ్ దేశస్థుడైన పోటి సారాసిన్ సీటో సంస్థ ప్రధాన కార్యదర్శిగా నేడు తిరిగి ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు

శ్రీ సారాసిన్ ఇంతకుపూర్వం థాయ్‌లాండ్ ప్రధానిగా, వాషింగ్టన్‌లో థాయ్‌లాండ్ రాయబారిగా, పదవులు నిర్వహించారు మొదట 1957వ సంవత్సరంలో ఈయన సీటో కార్యదర్శిగా ఎన్నికైనారు.

చనిపోయిన కోడి కూరతిని కుటుంబ సభ్యులందరి మృతి

బారామాటి (బెంగాల్) ఏప్రిల్ 10

పెంపుడు కుక్క ఎత్తుకవచ్చిన కోడిని కూరవండుకొని తిని ఒక కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు నిన్న హరిఘాట్ అనే గ్రామంలో దుర్మరణం పొందిన సంఘటన ఒకటి తెలియవచ్చినది

మరోవ్యక్తి ఆస్పత్రిలో చావు బ్రతుకుల్లో ఉన్నాడు.

పెంపుడు కుక్క ఎక్కడి నుండో చనిపోయిన కోడిని ఎత్తుకొనివచ్చినదని గమనించకుండా తిన్నాడు. తర్వాత ఆబ్బుచేసి అంతా ఎల్చారు, పారేసిన కూరతిని ఏడు కోళ్ళు రెండు కుక్కలు, ఒక పిల్లి కూడా చనిపోయాయట.

కృష్ణా,గోదావరినదులలో రాజేన్‌బాబు చితాభస్మ నిమజ్జన కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ఎ యస్. యస్)

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చితాభస్మాన్ని దక్షిణాదిలో కన్యాకుమారి వరకు గల వివిధ ప్రాంతాలకు కొనిపోయి అక్కడ నిమజ్జనం చేస్తారని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీనుండి ఇక్కడ పి.సి.సి. కి రాష్ట్రప్రభుత్వానికి అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది

రాజేన్‌బాబు చితాభస్మాన్ని రాష్ట్రంలో ఈనెల 26 వ విజయవాడ వద్ద కృష్ణానదిలోనూ, 27 వ తేదీ రాజమండ్రివద్ద గోదావరిలో సమజ్జనం చేస్తారు.

పై రెండు ప్రదేశాలలో చితాభస్మం నిమజ్జనోత్సవాలలో పాల్గొనవలసినదిగా ప్రజలందరికీ పి. సి. సి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ ప్రసాద్ చితాభస్మాన్ని నగరంలోనిమూసీనదిలో ఇదివరకే సమజ్జనం చేసినవిషయం పాఠకులకు విదితమే.

గూడూరు పింగాణీ ఫ్యాక్టరీ కార్మికులకు బోనస్

గూడూరు, ఏప్రిల్ 10

గూడూరు పింగాణీ ఫ్యాక్టరీ పని వారు ఈ నెల 9 వ తేదిన బోనస్ దినం జరుపుకున్నారు. జిల్లా మున్సిఫ్ శ్రీ యస్ కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. సిరామిక్స్ ప్రతినిధులు శ్రీ వి. వి. కే. రాజు ఒక నెల జీతం బోనస్‌ను రు. 6709-82 బోనస్‌ను ప్రకటించారు.

రైల్వే సప్తాహ వ్యాసం

ఇన్ని ఉక్కు తయారీకోసం ఎన్ని రైళ్ళు నడవాలి?

శ్రీ జి.డి. ఖాండేల్వాల్

ఆగ్నేయ రైల్వే మేనేజర్

ఆగ్నేయ రైల్వేకి పారిశ్రామికాభివృద్ధికి ఎడతెగని అనుబంధం ఏర్పడింది సమృద్ధ సంపదలు ఆరు రాష్ట్రాలగుండా ఈ రైలుమార్గం పోతున్నది. దేశంలో ముఖ్యమైన అయిదు ఉక్కు కర్మాగారాలకు ఇది ఉపకరిస్తున్నది. ఈ రాష్ట్రాలలో ఇనుము శోధించి వినియోగంలోకి తీసుకుపోవడం ఖనిజసంపద ఎంతైనా వుంది

ఒక్క టన్ను ఉక్కు ఉత్పత్తిచేయాలంటే అయిదు టన్నుల ముడి సామగ్రిని కర్మాగారానికి రవాణాచెయ్యవలసి ఉంటుందనేసంగతి చాలామందికి తెలియక పోవచ్చు. పది లక్షల టన్నుల ఉక్కు తయారు చేసే కర్మాగారానికి 18 లక్షల టన్నుల బొగ్గు 16 లక్షల టన్నుల ముడి ఇనుము 5 లక్షల టన్నుల మాంగనీస్ గుండకు వగైరా ఎన్నో రవాణా చెయ్యవలసి ఉంటుంది విటన్నిటినీ అనేక చోట్లనుంచి తీసుకు రావాలి

అంటే ఉక్కు కర్మాగారంనుంచి ఒక రైలు నిండా ఉక్కు తీసుకుపోయే ముందు ఆరు రైళ్ళ ముడిసరుకును కర్మాగారానికి ఆగ్నేయ రైల్వే రవాణా చేసిందన్నమాట నిత్యమూ ఉక్కు కర్మాగారాల కోటిమిల కోసం వేళతప్పకుండా సకాలానికి ముడిసరుకు అందచెయ్యాలి అంటే గడియారంలా పని జరిగిపోవాలన్నమాట

ఇంతేకాదు ఒక్కొక్క కర్మాగారానికి ఒక్కొక్క పద్ధతిన సరుకుని చుకునే ఏర్పాటు ఉంటుంది. అన్ని పద్ధతులకీ అనువుగా అన్నిరకాల వేగాన్లలోనూ సరుకుని పంపాలి రకరకాల ముడిసరుకులకి రకరకాల వేగన్లు ఉండాలి ఈ వేగన్లసంఖ్య రెండోప్రణాళిక ఆరంభంలో వందల్లో ఉన్నది కిందటేడాదికి వేలకి పెరిగింది.

ఇది ఉక్కుసంగతి, ఇంక బొగ్గు రవాణా ద్వితీయ తృతీయ పంచవర్ష ప్రణాళికల మూలంగా బొగ్గురవాణా తీరే మారిపోయింది తూర్పుభారత ప్రాంతంలోనూ. ఆగ్నేయ ప్రాంతంలోనూ కొత్త కొత్త బొగ్గు గనులు కనిపెట్టి బొగ్గుతియ్యటం మొదలుపెట్టారు దేశమధ్య ప్రాంతంలోనూ కోర్బా తల్చేరు ప్రాంతంలోనూ ముఖ్యంగా పెద్ద పెద్ద గనులు త్రవ్వుతున్నారు. ఈ బొగ్గుని వాడకపు ప్రాంతాలకి తీసుకు పోడానికి కొత్తకొత్త రైలు మార్గాలు వెయ్యవలసి వచ్చింది

ముడి ఖనిజాల ఎగుమతి

ఆగ్నేయరైల్వే పడిచప్రాంతంలో అనేక రకాల ఖనిజాలు దొరుకుతున్నాయి ఇనుము మాంగనీసు, బాక్సైట్ క్రోమ్ మొదలైనవి. ముడి ఖనిజాల ఎగుమతి బాగా ముమ్మరంగా సాగవారంభించింది దీ కోసం కమాఘర్ నించి కిరిబురు కీ, కొత్త పలనించి బేరేతికి కొత్త శాఖలు వేస్తున్నారు. సాలుకి రెండు లక్షల టన్నుల ముడి ఖనిజం రవాణాచెయ్యడానికి వీలుగా రైలుమార్గాలు వేసున్నారు

ఇలాగే ఇతర పరిశ్రమలూ వ్యవసాయోత్పత్తి, పెరిగే కొద్దీ, రైల్వే రవాణాకి శాకిడి ఎక్కువవుతూనే ఉంటుంది ఇందుకోసం రెండు ప్రణాళికల్లో ఆరు చిన్న మార్గాలు వేశారు మూడో ప్రణాళికలో కొన్ని వేస్తున్నారు. వీటి మూలంగా ఆగ్నేయ రైల్వే మార్గం మొత్తం పొడుగు 1955-56లో 5452 కిలోమీటర్లు ఉన్నది 6800 కిలోమీటర్లకి పెరుగుతుంది

ఇనిగాక వాగపూర్ దాకా ప్రధాన మార్గంలో జంటదారి వెయ్యడం పూర్తి కావచ్చింది ఖరగపూర్ నించి విజయనగరానికి జంటదారి ప్రారంభించబోతున్నారు. విజయనగరంనించి విశాఖపట్టణందాకా జంటదారి అప్పుడే పడ్డాయి. కలకత్తా నగర పరిసరాలలో ప్రయాణీకుల రద్దీ పరుగురవాణా బాగా పెరిగిపోతున్నందువల, హౌరా నించి పాంపూర్ కాకి మూడోదారి కూడా వెయ్యాలను కుంటున్నారు.

రద్దీ ఒత్తిడిగా ఉన్న చోట్ల. ఇంకా ఎక్కువ బండ్లు లాగించడానికి. త్వరత్వరగా రైళ్లు నడపడానికి డీసెల్ ఇంజన్లు ఏర్పాటుచేస్తున్నారు. విద్యుచ్ఛక్తి రైలుమార్గం కూడా వేస్తున్నారు ఉక్కు బొగ్గు. ముడిసరుకును రవాణాచేసే సరకులలో డీసెల్ ఇంజన్లనివిస్తారంగా ఉపయోగిస్తున్నారు. కిరిబుర్ నించీ బేబిలి నించి విశాఖపట్నం రేవు కూడా ముందు ముందు డీసెల్ ఇంజన్ లో సరుకు రైళ్ళు నడుపుతారు. పారిశ్రామిక ప్రాంతంలో విద్యుచ్ఛక్తి లైను ఏర్పాటు చేస్తున్నారు అసన్‌సోల్ నించి రూర్కెలా రిసిమ్ పురా నించి దుర్గాపోసికి ఈ ఏర్పాటు పూర్తయింది

ఇంతవరకు టూకీగా చెప్పిన దాన్ని బట్టి. ఆగ్నేయ రైల్వే చేస్తున్న పనే మిటో తెలుస్తుంది దేశం ఆర్థిక పురోభివృద్ధి రైలు మార్గాల అభివృద్ధిపైన ఆధారపడి వుంటుందని అందరికీ తెలిసి ఉన్నదే.

వ్యవసాయోత్పత్తి పెరుగుదల సమస్య

పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో నేడే చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి టి ఐ)

గతకొన్ని సంవత్సరాలుగా దేశంలో వ్యవసాయోత్పత్తి పెరుగుదల కష్టమాన్ని, రానున్న సంవత్సరాలలో అభివృద్ధికిగల అవకాశాలను చర్చించే నిమిత్తం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ రేపు ఇక్కడ సమావేశమౌతుంది.

పార్టీ సభ్యులందరికీ తీవ్ర ఆందోళన కలిగిస్తున్న ఈసమస్యపై గత వారంలో ఎ ఐ సి సి సమావేశంలో ప్లానింగ్ ఆహార, వ్యవసాయశాఖల మంత్రుల మధ్య వాగ్వివాదం జరిగింది.

ఇతోధికంగా ఖర్చు జరిగినప్పటికీ వ్యవసాయోత్పత్తి కుంటుపడుతున్నదని ప్లానింగ్ శాఖ భావిస్తున్నది. తృతీయ ప్రణాళికా లక్ష్యసాధనలో నిరాశ చెందవలసరంలేదని ఆహార, వ్యవసాయ శాఖల వాదన.

యెమన్‌లో భారత రాయబారి

న్యూయార్క్, ఏప్రిల్ 10

యెమన్‌లో భారత దేశదౌత్య సంబంధాల స్థాయిని రాయబార సాయికి పెంచాలని నిర్ణయమయింది. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ భారత రాయబారిగా ఉన్న శ్రీ మహమ్మద్ అజిమ్ హుస్సేన్. యెమన్‌లో కూడా భారత రాయబారిగా పని చేస్తారు.

హనుమకొండలో అగ్నిప్రమాదం 3 షాపుల దగ్ధం

వరంగల్లు ఏప్రిల్ 10 (పి టి ఐ)

నిన్న తెల్లవారుజామున హనుమకొండ అప్పర్ రేబజార్ లో సంభవించిన అగ్నిప్రమాదంలో మూడు దుకాణాలు దగ్ధమైనవి.

దీనివల్ల అగ్నిప్రమాదం సంభవించినట్టు జిల్లా అగ్నిమాపక దళాధికారి వివరించారు. అగ్నిజ్వాలలు చెలరేగిన గంటసేపటికి సమాచారం అందినప్పటికీ ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలు వ్యాపించకుండా ఆపులోకి కొనిరాగలిగినట్టు ఆయన వివరించారు.

హెచ్చుగ్రాంటుకై చర్మకారుల సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిడిందరాబాదు ఏప్రిల్ 10

రాష్ట్రంలో తోళ్ల పరిశ్రమల అభివృద్ధికోసం, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరస్యయ్య అధ్యక్షతన ఏర్పడిన సలహా సంఘ ఈ పరిశ్రమకు పంపాదించిన అనేక పథకాలను, ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయం లభించని కారణంగా అమలు జరుపలేక పోయిందని నిడిందరాబాదు చర్మకారుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ యం. మహాదేవరావు నేడు ఒక పత్రికా ప్రకటన చేశారు.

వివిధ వ్యక్తులకు రుణాల క్రింద పంచడానికి ప్రభుత్వం మంజూరుచేసిన లక్ష రూపాయల మొత్తం వ్యర్థమైనదని రుణాలకై దరఖాస్తులు పెట్టుకొన్న వందలాది చర్మకారుల ఆవేదనలను ఎదుర్కొనేందుకు ఈ మొత్తం చాలదని, కనుక జంటనగరాలలో నివసిస్తున్న చర్మకారులైన హరిజనుల నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పేందుకై ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేయాలని శ్రీ మహాదేవరావు అభ్యర్థించారు.

జూబ్లీహిల్స్‌పై శ్రీ వైద్యుల రమణారావు విడుదల

హైదరాబాదు ఏప్రిల్ 10 ఎఎన్.ఎన్

ఆంగ్ల వార పత్రిక "ఆంధ్రహెరాల్డ్" సంపాదకుడు శ్రీ వైద్యుల రమణరావును జ్యుడీషియల్ కస్టడీ నుండి పూచీకత్తుపై నిన్న విడుదల చేశారు.

నిజాం నవాబు ఆర్థిక సలహాదారు శ్రీ కారాపూరీ వాలా, వేసిన పరువు నష్టం దావా సందర్భంలో శ్రీ రమణరావును జ్యుడీషియల్ కస్టడీలో ఉంచిన విషయం మా పాఠకులకు విదితమే.

హత్యాప్రయత్న నేరంపై రిక్షావాడ్రైవరు అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 10

ఒక స్త్రీ విషయమై వచ్చిన తగాదాలో హనీఫ్ అనే వ్యక్తిని కత్తితో పొడిచి హత్య చేయడానికి యత్నించాడన్న నేరంపై హనీఫ్ అబులా జీ-ఆలీ అనే రిక్షా డ్రైవరును ముషీరాబాదు పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు.

గాయపడిన హనీఫ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.

ముషీరాబాదు పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ ఎ త్యాగరాజ్ ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు, మిలిటరీ ట్రక్కు ఢీకొనగా 5 గురి మరణం

సిల్చార్ ఏప్రిల్ 10

నిన్నటి దినం. కరీంగంజ్ వెళుతున్న ఒక సయాణీకుల బస్సు మిలిటరీ వాన్‌తో ఢీకొనగా నలుగురు సైనికులు ఒక ప్రయాణికుడు మరణించినట్టు ఇక్కడికి చేరిన ఒక వార్తవల్ల తెలియవస్తున్నది.

వినాయకుడి వీణ

బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ వాటి రోజులలో పొడ్ నవాబుల గురించి ఒక కథ ప్రచారంలో ఉంది వారిలో ఒకానొక నవాబుతో "కుంఫిణీ" వారికి యుద్ధం వచ్చింది సంస్థానంలోకి చొచ్చుకు వచ్చిన సేనలు కర్నూలుకోట ప్రాకారాల వరకూ వచ్చాయి. నవాబుగారి వజీరు యింకో లాభం లేదని గ్రహించాడు. బ్రిటిష్ సేనల చేతులలో ఓడిపోక తప్పదు. కనీసం నవాబు మా, ఆయన కుటుంబాన్నీ రక్షించడం తన కర్తవ్యం అనుకుని అన్ని ఏర్పాట్లూ చేశాడు నవాబు కుటుంబాన్ని సురక్షితంగా రహస్యంగా కోట దాటించి వేశాడు నవాబుగారు పారిపోవడానికి కోట వెనుక రహస్యంగా ఒక దౌడు గుర్రాన్ని సిద్ధం చేశాడు ఈలోపుగా కుంఫిణీ సైన్యాలు కోటలోకి చొచ్చుకొని వజీరు పొదవుడిగా తిరుగుతూ-జనానాలో వున్న నవాబు వద్దకు వెళ్ళి "అయ్యా! మరు పారిపోవడానికి అన్ని ఏర్పాట్లూ చేశాము" అంటూ వివరాలు చెప్పి ఇంకా ఒకరిద్దరు ముఖ్యులను రక్షించడానికి పరిగెత్తి వెళ్ళాడు

సైన్యాలు జనానా విభాగంలోకి వచ్చేశాయి. క్షణం ఆలస్యం చేసినా లాభం లేదు నవాబు దొరికిపోతాడు. అఖరి నిముసంలో నవాబు గదిలోకి వెళ్ళి వజీరు తొంగిచూశాడు: నవాబు పారిపోయాడని నిశ్చయం చేసుకుని తను కూడా పారిపోదామని; లేదు! లేదు! నవాబుగారు పోఫాలో తిరిగి కూర్చుని హుక్కా పీల్చుకుంటున్నారు!

వజీరుకు పణుకు పుట్టింది. "పారిపోలేదా!" అని గద్దించాడు. నవాబుగారు చిరాకుగా వజీరువైపు చూసి, "నీ మొఖం! ఎలా లేవను? ఇదిగో చూడు- కాలిజోళ్ళు వెలికిన పడ్డాయి. వాటిని బింబోళ్ళకు వచ్చి సరిగ్గా పెడితే గదా నేను తొడుక్కొగలను! జోళ్ళు లేనిదే నడవడం ఎలాగ?" అంటూ వజీరు మీద మండిపడ్డాడట.

నిజమే మరి! కాలిజోళ్ళను నవాబుగారు చేతితో తాకరు గదా! పేపకుడు పర్లి తొడిగి చాలి! అంతవరకూ ఆయన కదలడు! వజీరు నిర్ఘాంత పోయాడు. ఇంకొక్క క్షణం నిలుచుంటే సైనికులు వచ్చి తనను కూడా పట్టుకుంటారు. నవాబు మూర్ఖత్వాన్ని చూసి కోపం పట్టలేక వజీరు "సరే! అలాగేకూర్చోండి కుంఫిణి సైనికులు వచ్చి మీ జోళ్ళమా మిమ్మల్ని పరలోకానికి పంపేంతవరకూ నిశ్చింతగా కూర్చోండి!" అనేసి పారిపోయాడు.

మరు క్షణాన నవాబు కుంఫిణీ సైనికులకు దొరికిపోవడం - జైలులో మగ్గి చివరకు ఉరితీయ బడడం-అంతా చేరకథ

* * *

ప్యూడల్ దరా అంటే అలాఉంటుంది ప్రాణాలైనా పోగొట్టుకుంటారు గాని తన కాలిజోళ్ళు ముట్టుకోరు. అని బోర్లా పడితే సరిచేసే తీరుకోర్కోరు!

ఇటీవల హారాపరిస్థితిలో ఒక వార్తా సమీక్ష చదివితే సైన్ ఉపాఖ్యానం జ్ఞాపకానికి వచ్చింది ఉత్తర ప్రదేశ్‌లో అప్పటికీ యిప్పటికీ కాలం స్థితి పోయినట్టుంది ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ గుర్పు జిల్లాలలోకి ఇంకా యిరవై యేళ్ళాగ్గిం తొంగిచూడ లేదట. ఆ జిల్లాలు బీదరికంలో ఇండియాలో కెలా ఫస్టు మార్కు తెచ్చుకుంటున్నాయి ఆ మీంచారి వ్యవస్థ రద్దయినా ఇంకా జమీందారీ మనస్తత్వం పోలేదు.

ఆ జిల్లాలలో "అగ్రవర్ణాలకు" చెందిన కొందరు దర్జాకుటుంబాలవారు ఉన్నారట. అయితేనేంకాక పూటకు తిండిలేని స్థితిలో ఉన్నారు. ఒక ఎకరమో అర ఎకరమో పొలం ఉంటుందట ఆ అగ్రకులాలవారికి ఒక నిషేధం ఉందట. గొప్ప పలచ్చులు నాగలి పుట్టుకోకూడదు. నాగలి కాకితేదాలు మైలపడిపోతారు. బహుశా కులంకూడా చెడవచ్చు. అంటేక ఉన్న పొలం అంతాకలిపి ఒక ఎకరమైనా, ఆ "భూస్వామి" ఏం చేసాడు? ఒక హరిజన కుటుంబాన్ని తెచ్చి సేద్యానికి పెడతాడు.

ఆఎకరం పొలాన్నీ హరిజనకుటుంబం సేద్యం చేస్తే, వాళ్ళకు సగం ఫలసాయం యిచ్చి తక్కినసగంతీసుకుంటాడా "భూమందు" గారి కుటుంబం జీవిస్తుంది. ఎకరంపొలం రెండు కుటుంబాలను పోషించాలి! అంతేకాని ఆ "అగ్రవర్ణుడు" స్వయంగా నాగలి పట్టడు! పోనీ. జీవనోపాధికి మరొకవృత్తి చేపడతారా అంటే అదీ చెయ్యడు! మరానా భూస్వామి యింకొక చోట "కొలువు" చేసైనా మర్యాద పోతుంది! ప్రతిష్ఠ మంటకలుస్తుంది!

* * *

ఉత్తరప్రదేశ్ స్థితి అంత అద్భుతంగా ఉంది. పొడ్ నవాబుల యుగం అక్కడింకా అంతరించిపోలేదన్నమాట. పోనీ తీరా చూడబోతే ఉత్తర ప్రదేశ్ రాయితత్వమే కేంద్రంలో ఉండి నవభారతాన్ని పరిపాలిస్తున్నది! ఇటువంటి దేశంలో ప్రజాస్వామిక జీవన విధానమూ, సోషలిజమూ అంటూ వినాదాలు వల్లించి ఏం ప్రయోజనము? పాలనవర్గంలోనే కొందరిలో బాహాటంగానూ కొందరిలో అంతరంగానూ ప్యూడల్ మనస్తత్వం గాఢంగా పాతుకొని ఉంది.

మన ఆంధ్రరాష్ట్రం కొంత మెరుగేమో పరిపిస్తున్నది. కనీసం యీ రాష్ట్రంలో- వాగలి ముట్టుకుంటేచే కులభ్రష్టులు అవుతారని భయపడే "అగ్రకులాల" వారు ఎవరూ లేరుఅనూటంకూడా పేవ్యవసాయం అంటే ఇక్కడిఅగ్రకులాలవారికి కూడా మక్కువ ఎక్కువ. అవసరమైతే వాగలి పట్టి దున్నడానికి ఎవరికీ అభ్యంతరం లేదు.

* * *

అంతమాత్రాన యిక్కడ ప్యూడల్ మనస్తత్వం లేదా అంటే-లేకేం!పుష్కలంగా ఉంది. నాగలి ముట్టుకొంటారు గాని, కాలిజోళ్ళు ముట్టని పొడ నవాబులవంటి "ప్రజానాయకులు" యిక్కడా ఉన్నారు. 1955 ఎన్నికలప్పుడు ఒక పల్లెటూరి నాయకుడు గ్రామాలలో ప్రచారానికి బయలుదేరాడు. దారిలో పంటపొలాలవలూ, పిల్లకాలువలూ దాటవలసి వచ్చేటప్పుడు జోళ్ళు అవతల గట్టున వదిలేసి నీళ్ళలో నడిచి యివతలకు వచ్చేవాడు. ఆ పాదరక్షలు తెచ్చి మళ్లీ తొడిగించడానికి వెంటనెప్పుడూ" ఒక సేవకుడు" కావలసి వచ్చేవాడు!-(గోరా కలుస్తుంది!

* * *

మంగమ్మతో అంత సున్నితమైన విషయాన్ని ఎలా ప్రస్తావించాలో అర్థం కాక సుందరం నా సాయం కోరాడు. "సరే. నువ్వా పక్కగదిలో కూర్చుని వింటూ ఉండు నేనడుగుతాను లేనని" అన్నాను.

"మంగమ్మా! ఒనిముషంఇటురా.... ఏమిటి మరీ తమ్ముని నిరసంగా కనపడుతున్నావ్" అన్నాను.

"ఏం చేసేదమ్మా! కామ్రేడ్ కాస్త పులుపోయి ఏకనీరపాన పడిపోయినానమ్మా" అంది మంగమ్మ నిస్పృహగా.

"నిజమే మరి. ఒకటా రెండా! తొమ్మిదిసార్లాయె. పోనీ ఇకనైనా ఆ కాస్తుల గొడవ వదిలించుకోగూడదా! ఈ ఉన్న తొమ్మండుగురు ఆడపిల్లలూ ఉంటే చాలదూ నీకు" అన్నాను.

"అదేం మాటమ్మా చెప్పుకి తీసిపిల్లల్ని ఎట్లా కాదంటాం? అభగవంతుడి దయ మా మీద ఉండాంట్టి వాళ్ళడుపున ఇన్నాళ్ళాయిబు కాసేవాయ్....ఇకముందువమి రాని పెట్టాడో" అంది మంగమ్మ చేతులు పైకెత్తి దేవుడికి నమస్క

చైనాలో పలుచోట్ల కమ్యూనిస్టువ్యతిరేక ప్రదర్శనలు

బెర్లిన్ ఏప్రిల్ 10 (నఫెన్)

చైనాలో పెక్కుచోట కమ్యూనిస్టు అధిపేత మావో సె టుంగ్ కి వ్యతిరేకంగా భారీఎతున ప్రదర్శనలు జరుగుతున్నట్టుగా తూర్పు బెర్లిన్‌కు చేరిన వార్తలన్నీ తెలుస్తున్నది.

కొత్తగా దిగ్బంధనకు గురైన పదిలక్షల ప్రజలు లావోస్ ప్రాంతంలోని హోక్యాంగ్‌లో గత ఫిబ్రవరిలో విరవన ప్రదర్శనలు జరిగాయి. ప్రదర్శకులు పోలీసులను, సైనికులను ధిక్కరించి ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలను ధ్వంసం చేసి, అధికారులను కూడా చితకబాట్టి, అధికార రికార్డులను దగ్ధంచేశారు.

కొందరు కమ్యూనిస్టు కార్యకర్తలను కాళ్ళు చేతులు కట్టివేసి ప్రదర్శకులు ఊరేగుతూ పోయినట్టుహాంకాంగ్ వార్తలు తెలుపుతున్నవి.

మావో ప్రభుత్వం పతనం కావాలనీ వేలసంఖ్యలో అధికారంలోకి రావాలని నినాదాలతో కమ్యూనిస్టు కార్యాలయాలపై పలే ప్రదర్శనలు పోస్టర్లు అతికించారు.

ప్రదర్శకులు సైనికేంద్రంపై దాడిజరిపి ఆయుధాలను దోచుకోవాలని యత్నించారు.

మంచూరియా, మంగోలియా పీకింగ్‌లో ఈ ప్రదర్శనలకు కొద్దిమంది ముస్లిం జాతీయవాదులు నాయకత్వం వహించినట్టు ఈ వార్తలు పేర్కొంటున్నవి.

పీకింగ్‌లో ప్రదర్శకులకు సైనిక పోలీసులకూ మధ్య, ఇస్లామిక్ రెజిలేషన్ నాయకత్వం వహించారు.

పలువురు జాతీయవాదులను, మత నాయకులను ప్రభుత్వం అరెస్టుచేసింది.

అంతర్జాతీయ యువశాస్త్రవేత్తల సమావేశం

లండన్‌లో జూలై నెలలో ఏర్పాటు

లండన్, ఏప్రిల్ 10

ప్రపంచ పట్ల ప్రజల జీవితంలో పరిశోధనలు అన్నది జులై 19 నుంచి ఆగస్టు 2 వరకూ లండన్‌లో జరగే అంతర్జాతీయ యువశాస్త్రవేత్తల అయిదవ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశము బ్రిటిష్ శాస్త్రవిజ్ఞానాభివృద్ధి సంఘం సమావేశాలలో ఒకటైన లండన్ (వెండ్స్) ప్రపంచ మిత్ర సంఘం ఆధ్వర్యాన ఏర్పాటయ్యే ఈ సమావేశానికి ముప్పైవేల ఖైదీలు ప్రపంచం నుంచి 500 మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా ఈ సమావేశానికి సంబంధించిన ప్రత్యేక పోస్టులు ప్రారంభ సమావేశంలో ప్రదర్శించబడతాయి. బ్రిటిష్ శాస్త్రవేత్త జ్ఞానాభివృద్ధి మండలి అధ్యక్షుడు సర్ ఎరిక్ ఆమిత్ కూడా సమావేశంలో ప్రసంగిస్తారు.

బ్రిటన్‌లోని విశ్వ విద్యాలయాలకూ పారిశ్రామిక సంస్థలకూ, శాస్త్ర వైజ్ఞానిక సంస్థలకూ ప్రతినిధులను పంపుతున్నారు. వైజ్ఞానిక కార్యక్రమం ఏర్పాటైనది.

శాంతి సమయంలో అణుశక్తిని బ్రిటన్‌లో వినియోగించడం గురించి ఏర్పాటైన ప్రాజెక్టులో అణు విద్యుత్ కేంద్రాన్ని చూచి తెలుసుకుంటారు ప్రతినిధులు ఇట్టి అణువిద్యుత్ కేంద్రాలమంచి బ్రిటన్‌కు కొంత విద్యుచ్ఛక్తి సప్లయి అవుతున్నది.

బ్రిటిష్ టర్బో ప్రాప్ విమానం ప్రదర్శనకు భారతదేశానికి రాక

లండన్, ఏప్రిల్ 10

రెండవ జట్టు ఆవోరి జట్ట టర్బో ప్రాప్ ఫిడర్ విమానములలో ఒకటి భారతదేశంతో సహా కొన్ని దేశాలలో ప్రదర్శనకు లండన్ నుంచి ఏప్రిల్ 4న బయలుదేరి వెళ్ళనది. ఈ ఆవోరి 748 విమానం కెయిరో, ఖార్టూమ్, కాలిక్‌పరి పోర్ట్‌పోర్ట్‌లలో ప్రదర్శన తరువాత ఏప్రిల్ 22వ జాంగ్ జాక్‌కు వెళుతుంది అక్కడి నుంచి సైగాన్. మనిలా కొలంబో, పూర్, భాట్మండూ న్యూఢిల్లీలతో బొంబాయిలకు వెళ్ళి డమాస్కస్, రోమ్‌ల మీదుగా లండన్‌కు తిరిగి వస్తుంది ఈ ప్రదర్శన వర్యటన 7వారములు జరుగుతుంది.

ఈ దశం విమానాల పట్ల చాలా దేశాలలో ఆసక్తి పెక్కుగా వైనందున, ఈ పర్యటన ఏర్పాటైనది. 4గురు ప్రయాణీకులు తమ పాస్లతో ఈ విమానంలో ప్రయాణం చేయవచ్చు.

భారత వైమానిక దళం కోసం కొనుగోలు చేయబడిన ఆధునిక విమానాలకు కూడా అనుమతి పద్ధతిలో ఈ రెండు రకాల ఆవోరి విమానాలనూ భారతదేశంలో ప్రదర్శనకు ఏర్పాటు చేస్తున్నారు.

ఇవాళ లండన్ నుంచి బయలుదేరిన ఆవోరి విమానంలో ఆవోరి సంస్థ అధ్యక్షుడు భాగం మేనేజరు శ్రీ ఇ. గాలిబ్రెత్ తోపాటు కొంతమంది నిపుణులు వెళ్ళారు.

పంపాస్‌లో కిరిబురు ముడిఇనుము ఫ్యాక్టరీ

ఈ ఏడాది మధ్యలోనే ఉత్పత్తి ప్రారంభం కాగల సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 పి టి ఐ

ఒరిస్సాలో కిరిబురు ముడి ఇనుము ఫ్యాక్టరీలో ఈ సంవత్సరం మధ్య కాలంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు గనులు ఇంధనం శాఖల మంత్రి శ్రీ కె. డి మాలవీయ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

సెనెగల్ గ్రామంపై తమవిమానాలు దాడి జరిపినవనేవార్త నిజం కాదని పోర్చుగల్ ప్రభుత్వం నేడు అధికార పూర్వకంగా ఖండించింది పోర్చుగల్ ప్రభుత్వ విమానాలు నిన్నఅసలుబయలు దేరనే లేదని ప్రభుత్వప్రతినిధి ఒకరు అన్నారు.

కార్పొరేషన్ చర్చ

(1వ పేజీ తరువాయి)

నిర్వర్తించాలని సభ్యులు కోరారు.

బస్సు సర్వీసు అగ్నిమాపకదళం విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైన శాఖలను కార్పొరేషన్‌కు అప్పగించడానికి ప్రభుత్వం వీలు కల్పించకపోవడం పట్ల కూడా సభ్యులు తమ అసంతృప్తిని వ్యక్తంచేసారు. కలకత్తా, బొంబాయి మొదలైన నగరాలలో పౌరసంస్థలే వాటిని నిర్వహిస్తుండగా నగరంలో వాటిని కార్పొరేషన్‌కు అప్పగించక పోవడం సరి కాదని సభ్యులు విమర్శించారు.

కమిషనర్ నివేదిక

వాటర్ వర్క్స్ శాఖను 1961 సెప్టెంబర్ 5 జిల్లా తీసుకోవాలనిఅక్టోబరు సంవత్సరం జులై నెలలో కార్పొరేషన్‌కు ప్రభుత్వం తెలిపినదని కమిషనర్ శ్రీ యం. లోకనాథం తమ నివేదికలో పేర్కొన్నారు

తొలిదశలోనీటి సరఫరా బాధ్యతను అప్పగించ వలసినదని కార్పొరేషన్ కోరగా అంతకు పూర్వం ప్రభుత్వం ఈ శాఖపై వ్యయ పరచిన రు 200 లక్షలను చెల్లించి ఈ బాధ్యతను స్వీకరించ వలసినదని ప్రభుత్వం తెలిపినది.

నీటి సరఫరా రాబడిని నమోదుచేసే విధానాల ద్వారా స్వయం సమృద్ధిపే శాఖ లాభ దాయకం ఈ కార్యక్రమాన్ని తయారు చేసుకోవచ్చని ఆతరువాత ప్రభుత్వం తెలిపినట్లు శ్రీలోకనాథం పేర్కొన్నారు. కార్పొరేషన్ పర్యవసత్థ సమావేశంలో ఈ ప్రతిపాదనలుచేసి దాని నిర్ణయాలను గత సంవత్సరం డిసెంబరు నెలాఖరు లోపల తెలుపాలని ప్రభుత్వం కోరింది

ఏటారు 13 లక్షల నష్టం

నీట సరఫరా బాధ్యత నిర్వహణ వల్ల ఏటా వచ్చే ఆదాయం కంటే అయే వ్యయం ఏటారు. 13 లక్షలకు పైగా ఉన్నదని శ్రీ లోకనాథం అన్నారు.

ప్రభుత్వ ప్రతి విధానాల ప్రకారం అదనంగా రు. 10.64 లక్షలు చెల్లించ వలసి ఉంటుంది. తద్వారా రు. 24 లక్షలకు పైగా కార్పొరేషన్‌కు ఏటా కొరత ఏర్పడుతుంది.

చీఫ్ ఇంజనీర్ సూచనలు

మూత్రశాలలు మొదలైన వాటికి సరఫరా చేసే నీటిపై కూడా ప్రస్తుత రేట్ల ప్రకారం ప్రజలపై పన్నువేసే పక్షంలో రు. 8.56 లక్షలు అదనపు ఆదాయం సమకూరుతుందని చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి నివేదించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

కమిషనరు తిరస్కరణ

చీఫ్ ఇంజనీర్ తెలిపిన సూచనలలో పెక్కు ఆచరణయోగ్యంకాదని ఆయన అన్నారు. దేవాలయాలు మొదలైన వాటికి సరఫరా చేసే నీటిపై పన్ను వేస్తే ప్రజల విమర్శలను ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన అన్నారు. నీటిప్రవాహం కంటోన్మెంట్ ప్రాంతాలకు చేసే నీటి సరఫరాపై పన్ను ఎక్కువ లేదనందువల్ల సమకూరే ఆదనపు ఆదాయం చాలా తక్కువనీ ఇక హైదరాబాదు [illegible] అప్పటికే యూనిట్‌కు ఆరు అణాలు చెల్లిస్తున్నారని, దానిని 56 నయాపైసలకు పెంచితా మీటర్ లేని కనక్షన్ల రేట్లను ముప్పయి మూడున్నర శాతానికి పెంచితా ప్రజలలో తీవ్రమైన ఆందోళన నెలకొంటుందని శ్రీ లోకనాథం పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ సూచనలు

నగరంలో డ్రయినేజి నిర్మాణబాధ్యతను పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం అప్పగించిన పద్ధతిలోనే ప్రభుత్వం ఇప్పుడు వాటర్ వర్క్స్ శాఖను కార్పొరేషన్‌కు అప్పగించాలని శ్రీ లోకనాథం ప్రత్యామ్నాయ సూచనచేసారు. ఈ బాధ్యతను ఉచితంగా అప్పగించాడవే కాక ఆపైన కొన్నేళ్ళ వరకూ, కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఆర్థిక సహకారాన్ని కూడా అందజేసినదని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇప్పుడు విధిస్తున్న షరతులపై నీట సరఫరా బాధ్యతను తీసుకొనే పక్షం లాభం ఏమీరాక పోగా వ్యయ అధికమై కార్పొరేషన్‌కు అదొక పెద్దభారంగా తయారు అవుతుందని కమిషనర్ హెచ్చరించారు దీనివల్ల ఇతర కార్యక్రమాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ గోస్వామి ప్రసంగం

నగరంలో నీట సరఫరా పరిస్థితి సరిగా లేదని పలుకాలనుల నుండి అరోపణలు వస్తున్నాయనీ. కాబట్టి 12 లక్షల మంది నగర పౌరులకు సంబంధించిన వాటర్ వర్క్స్ శాఖను కార్పొరేషన్ తీసుకోవాలని శ్రీ దేవేంద్రపురి గోస్వామి (సోష) అన్నారు. మీటరులేనిచోట్ల మీటరును ఏర్పాటుచేయడం, నీటిసరఫరా ధారణిని సవ్యంగా పెంచడం మొదలైన చర్యలద్వారా ఈశాఖకు ఇప్పుడు వాటిల్లుతున్న నష్టం పూడ్చవచ్చని ఆయన అన్నారు.

ఇప్పటికే పట్టంమీద నడుస్తున్న ఈ శాఖను కార్పొరేషన్ తీసుకున్నప్పటికీ నష్టమే వాటిల్లుతుందనీ, అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం హెచ్చించిన సొమ్ము మేరకు కార్పొరేషన్ చెల్లించాలని పట్టుపట్టడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

శ్రీ సత్యనారాయణశాస్త్రి ప్రసంగం

ఒక శతాబ్దం క్రితం డ్రయినేజి శాఖను కార్పొరేషన్ తీసుకొన్నప్పుడు కూడా దానికి నష్టం వస్తూనే ఉన్నదనీ అయితే ఆ తరువాత అదనపు పనరుద్ధరణ ద్వారా అనష్టం పూడ్చుకోవడం జరిగినదనీ శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి (కాం) అన్నారు.

నగర ప్రజలకు సౌకర్యాలు సమకూర్చే దృష్టితో లాభనష్టాల ప్రసక్తి లేకుండా వాటర్ వర్క్స్ శాఖను కార్పొరేషన్ స్వీకరించాలని ఆయన అన్నారు. పౌర సంస్థలలో కార్పొరేషనుకు సరిఅయిన వాటా ఉండాలని ఆయన అన్నారు.

శ్రీ లక్ష్మీనారాయణప్రసంగం

చిక్కడపల్లి మలక్‌పేట మొదలైన ప్రాంతాలలో జనాభా బాగా పెరిగినదనీ, దానికి తగ్గట్టుగా నీట సరఫరా పరిస్థితిమాత్రం మెరుగు పడలేదనీ శ్రీ కె. లక్ష్మీనారాయణ (ఇండి) అన్నారు. అందువల్ల వాటర్ వర్క్స్ శాఖను కార్పొరేషన్ తీసుకోవాలని ఆయన అన్నారు.

అధిక జనసాంద్రతగల ప్రాంతాలలో ఎక్కువ శక్తిగల కొళాయిలను ఏర్పాటు చేసే నిమిత్తం వాటర్ వర్క్స్ శాఖను అప్పగించేందుకు ప్రభుత్వం గ్రాంటు ఇవ్వాలని ఆయన అన్నారు.

సలాహుద్దీన్ ఒవైసీ విమర్శ

పలుకుబడి గలవారు నీట కనెక్షనులు సంపాదిస్తున్నారని శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ [మజ్లిస్] అన్నారు. తాముఉండే చోట నీటికొరత లేదనీ, ఆ ప్రాంతంలో ముగ్గురు మంత్రులు ఉండటమే దీనికి కారణమనీ. అలాగే కొన్నవారు ఉండే చోట నీట కొరతకలదని ఆయన అన్నారు. "ఎక్కువ శక్తిగల కొళాయిలను ఆ ప్రాంతాలలో ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. వాటర్ వర్క్స్ శాఖను కార్పొరేషను తీసుకొన్నతరువాతే ఇటువంటి పక్షపాతానికి తావులేకుండా నగర ప్రజల అవసరాలు తీరగలవని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని పరిశీలించి నివేదిక అందజేయవలసినదని స్థానాసంస్థాన్ని కోరాలని శ్రీయుతులు ఎస్. జయాచారి, నరసింహాచారి (కాం) సూచించారు.

దీని మూడవపై ఈ విషయాన్ని సాయిూ పంపానికి సంపదం జరిగింది. (శ్రీయుతులు మహమ్మద్ ఇబ్రహీమ్, నద్యాద్ అహ్మద్, జగజీవన్ ప్రసాద్ కూడా ఇంతకు పూర్వం ప్రసంగించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా ప్రతిపాదన ఏదీ చేయలేదు

కొసిగిన్ పర్యటన విశేషాలపై పాక్ విదేశాంగమంత్రి భుట్టో వివరణ

ఢాకా, ఏప్రిల్ 10

కాశ్మీర్ విభజన ప్రతిపాదనవేదీ అమెరికా సూచించలేదని పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ భుట్టో నేడు జాతీయ అసెంబ్లీలో చెప్పారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ విధానసిద్ధాంతాల సంఘం ప్రధానాధికారి శ్రీ వాల్టర్ కొస్టోవ్ గత మాసంలో పాకిస్తాన్‌లో పర్యటన జరిపిన సందర్భంలో పాకిస్తాన్ అధ్యక్షుడు విదేశాంగ వ్యవహారాల మంత్రి తదితరులతో, తదితర అధికారులను కలుసుకున్నారని అప్పుడు ఆయన కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఏ ప్రతిపాదనను మాచించలేదని శ్రీ భుట్టో అన్నారు.

ఇండియా-పాకిస్తాన్‌ల అభిప్రాయాలను తెలుసుకోడానికి మాత్రమేఆయన వచ్చారని శ్రీ భుట్టో అన్నారు.

పాకిస్తాన్ లావోదళాలలో ఉత్తర వియత్నాం కమ్యూనిస్టులు

అరోపణలపై దర్యాప్తు

జరపాలనిలావోస్ ప్రధానిఅభ్యర్థన

వియెంటియేన్, ఏప్రిల్ 10

లావోస్‌లోని పథేట్ లావో పక్షం పై నిరసనలు రెండింటిలో ఉత్తర వియత్నాం కమ్యూనిస్టులు ఉన్నారని తటస్థ పక్షంచేసిన అరోపణపై వెంటనే దర్యాప్తు జరపించవలసిందిగా లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నా ఫౌమా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌ను కోరారు.

వ్యాపార సంస్థల్లో చేరిన రిటైర్డ్ అధికారులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

అఖిల భారత ప్రభుత్వోద్యోగ శ్రేణులలో (ఆలిండియా సర్వీసెస్) పనిచేసిన ఉద్యోగం నుంచి విరమించుకొన్న వారిలో 80 మంది వ్యాపార సంస్థల్లో చేరారు. అంటే, 1961 లో 17 గురు 1963 లో 18గురు చేరారు. లోక్‌సభలో ఇవాళ దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలిపారు.

మిగ్ ఇంజన్ల ఫ్యాక్టరీ కూడా మహారాష్ట్రలోనే ఏర్పాటు

శ్రీ కన్నమ్‌వార్ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 10

మిగ్ విమానాల ఫ్యాక్టరీకి చెందిన ఇంజన్ ఉత్పత్తి విభాగాన్ని, చక్రాల ఉత్పత్తి విభాగాన్ని రెండింటిని మహారాష్ట్రలోనే నెలకొల్పే అవకాశం ఉన్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం.యస్. కన్నమ్‌వార్ నేడు ఇక్కడ పత్రికావిలేకరులకు తెలియచేసారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం గైకొనవలసి ఉన్నదని కూడా ఆయన అన్నారు.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ స్థాపనకై మహారాష్ట్ర ప్రభుత్వం 4000 ఎకరాల స్థలాన్ని సేకరించనున్నదని కూడా ఆయన తెలియచేసారు.

నేడు పత్రికావిలేకరులు శ్రీకన్నమ్‌వార్‌ను పచివాలయంలో కలుసుకొని మిగ్ విమానాల ఇంజన్ల ఉత్పత్తి ఫాక్టరీని ఒరిస్సాలో స్థాపించే విషయాన్ని కేంద్రం పునః పరిశీలిస్తున్నదని కటక్ నుండి అందిన ఒక వార్త వల్ల తెలుస్తున్నదని, ఈ విషయాన్ని గురించి మీరేమైనా చెప్పగలరా అని ప్రశ్నించగా శ్రీ కన్నమ్‌వార్ పై విధంగా చెప్పారు.

మహారాష్ట్రలో బాలుగు ఆయుధోత్పత్తి కర్మాగారాలను కూడా స్థాపించడానికి కేంద్రం సంకల్పించినట్టు ఆయన తెలియచేసారు.

ఈ కర్మాగారాలకు నెట్టు బడి కొన్నికోట్లరూపాయలు ఖర్చవుతుందని ఆయన అన్నారు.

కృష్ణా-గోదావరీ నదీజలాలసమస్యపై సంప్రతింపులు జరపడానికై మహారాష్ట్ర ప్రభుత్వం సంపన్న ప్రతినిధి వర్గంలో, కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఈనెల 22 తేదీలో చర్చలు జరిపే అవకాశం ఉన్నదనికూడా ఆయన అన్నారు.

జార్న్ మైదానంలో ప్రత్యర్థిపక్షాల మధ్య రాజీ : నవచైనా వార్తా సంస్థ ప్రకటన

హాంకాంగ్, ఏప్రిల్ 10

స్పర్థలకు స్వస్తిచెప్పి, జార్న్ మైదానం ప్రాంతంలో తిరిగి శాంతిని పునరుద్ధరించడానికి, సుహృద్భావ సంబంధాలుకలిగి ఉండడానికి లావోస్ తటస్థపక్ష సేనలు, పథేట్ లావోస్ పక్ష సేనలు, అంగీకరించినట్లు నవచైనా వార్తాసంస్థ నేడు తెలియచేసింది.

పథేట్ లావో రేడియో వార్తను ఒకదానిని ఉదహరిస్తూ నవచైనా వార్తా సంస్థ పై విషయాన్ని తెలియచేసింది జార్న్ మైదానంలో శాంతిని పునరుద్ధరించడానికై, తటస్థపక్ష సేనాధ్యక్షుడు జనరల్ కాంగ్‌నీ పథేట్ లావో రాజకీయ విభాగానికి యెులావో హాక్సత్ పాల్గొని నిరాధిష్ఠానమండలి ప్రతినిధి సింగ్ కాపోలకుమధ్య ఒప్పందం కుదిరినట్లు నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

సరిహద్దు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఉత్తరప్రదేశ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లలో టిబెట్ సరిహద్దులకి దాపులో ఉన్న జిల్లాల అభివృద్ధికోసం 1962-63 లో రెండు కోట్ల రూపాయలు మంజూరయినాయి ఈ జిల్లాల పేర్లు ఉత్తర ప్రదేశ్‌లో పిథోర్ ఘర్, చమోలీ ఉత్తరకాశీ పంజాబ్‌లో లహౌల్, కాశ్మీర్‌లో లడఖ్ హిమాచల ప్రదేశ్‌లోని కిన్నౌర్ జిల్లాలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ జిల్లాలలో అనేక స్కూళ్ళు తెరిచారు. రోడ్లు వేశారు. చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పారు. ఆస్పత్రులు పెట్టారు. మంచి నీటి సప్లై ఏర్పాట్లు చేశారు. ఉత్తరకాశీ, పిథోర్ ఘర్ జిల్లాలలో వేలాది ఫలవృక్షాలు నాటారు లడఖ్‌లోనూ. కిన్నౌర్ జిల్లాలోనూ అడవులు వేయిస్తున్నారు

ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో వంతెనలపైగానూ, కిందుగానూ రోడ్ల నిర్మాణం ఖర్చులో రైల్వేల వాటా కింద మరూరు రూ. 3 కోట్లు కేటాయించడానికి ఉద్దేశించబడిందని నిన్న లోక్‌సభలో శ్రీమతి సావిత్రి నిగమ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి తెలియచేశారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో మొదట రెండు సంవత్సరాలలో ఇందు నిమిత్తం రూ. 19 లక్షల మొత్తం వ్యయమైంది.

లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు

విశ్వవిద్యాలయోపాధ్యాయుల జీతాల స్కేళ్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

కేంద్ర విశ్వవిద్యాలయాలలోని ఉపాధ్యాయులకు నిర్ణయించబడిన జీతాల స్కేళ్ళను అమలుజరపడానికి ఇప్పటికే 26 రాష్ట్రవిశ్వవిద్యాలయాలుసమ్మతించాయి. ఈ సంగతి కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ఇవాళ లోక్‌సభలో ప్రశ్నల సమయంలో తెలియ చేశారు ఈ జీతాల స్కేళ్ళను విశ్వవిద్యాలయాల గ్రాంటు సంఘం నిర్ధారణ చేసింది. అయితే ఇవి అనుబంధ కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తించవు.

అనుబంధ కళాశాలల్లో వీటిని వర్తింపచేసే బాధ్యత విశ్వవిద్యాలయాలది. ఉత్తమ విద్యార్థులు కలవారిని ఈ కళాశాలల్లో నియమించడంతోసమయినా ఈ స్కేళ్లు ఇవ్వవలసిందని గ్రాంట్ల సంఘం విశ్వవిద్యాలయాలకు సలహా యిచ్చింది. కూడా.

సెకండరీ పాఠశాలల్లో అధునాతన విధానాల వ్యాప్తికి కృషి

అధునాతన విధానాల వ్యాప్తికి సహాయ సదుపాయాలను(ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్) 11 700 హైస్కూళ్లు హైయ్యర్ సెకండరీ స్కూళ్ళకు సంబంధించిన 98 ఉపాధ్యాయ కళాశాలల్లో ఏర్పాటు చేసినట్లు, కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ఇవాళ లోక్‌సభలోచెప్పారు. ఈ అధునాతన సదుపాయాలవల్ల మంచి ఫలితం కనపడుతోందన్నారు. ప్రైమరీ స్కూళ్ళకోసం 29 ఉపాధ్యాయ పాఠశాలల్లో ఈ సదుపాయాలు ఏర్పాటయినాయి. శ్రీ పి. వెంకటసుబ్బయ్య. శ్రీ పి.ఆర్. చక్రవర్తి వేసిన ఒక ప్రశ్నకి సమాధానంగా మంత్రి ఈ అంశాలు తెలిపారు.

తీర్పుకాని దావాలు

హైకోర్టుల్లో విచారణ పూర్తికాని దావాల సంఖ్య 1962 ఆఖరికి 2,21,856 1962 ఆరంభంలో 2,10,372. సుప్రీంకోర్టులో 1962 ఆరంభంలో వీటి సంఖ్య 1,977, ఆఖరిలో 1,713. లోక్‌సభలో ఇవాళ దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ హజారీ నవీన్ ఈ వివరాలు తెలియచేశారు.

ప్రెస్‌కౌన్సిల్ బిల్లుకు పత్రికా సలహా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

'ప్రెస్ కౌన్సిల్' స్థాపనకు అవకాశం కల్పించే ముసాయిదా బిలును పత్రికా సలహా సంఘం నేడు ఆమోదించింది.

దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు, పరిశీలన నిమిత్తం వ్యాయమంత్రిత్వశాఖకు పంపుతారు.

"ప్రెస్ కౌన్సిల్ నిర్వహణకు సంబంధించిన ఖర్చుల భారాన్నంతా, వారా పత్రికల సంస్థలే భరించాలని కమిటీ నిర్ణయించింది. దీనికిగాను ప్రతికలు ఉపయోగించే "న్యూస్‌ప్రింట్"పై పన్నులరేటు లెవీటన్నుకు, వదిరూపాయల కంటే మించరాదన్న అంశాన్ని కమిటీ అంగీకరించింది సబ్‌కమిటీ తయారుచేసిన చిత్తుబిల్లులో సలహాసంఘం కొన్నిమార్పులను చేసింది

ఈ బిల్లులో నిర్దేశించిన అంశాల ప్రకారం వారాపత్రికల స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడంలో పరిహాయపడటం వారాపత్రికలు జర్నలిస్టులతో కమిషనును నెలకొల్పడం ఉపజీవికులకు అనుగుణంగా ఉన్నవ ప్రమాణాలను నిలబెట్టడం గుత్తయాజమాన్యం లేదా పత్రికలపై ఆధిపత్యాన్ని కొనకొల్పే ధోరణులను పరిశీలించి అవసరమయ్యే పక్షంలో పరిష్కార మార్గాలను సూచించడంలోను ప్రెస్ కౌన్సిల్ సహాయపడుతుంది.

సంపాదకుడుగాని, జర్నలిస్టుగాని పత్రికాధిపతులకు లేదా జర్నలిస్టులకు సేవా ప్రమాణాలకు వ్యతిరేకంగా పంచరించినట్లుగాని లేక ఒక సంపాదకుడు లేదాజర్నలిస్టులోని వృత్తిసంబంధించి చెడుగా వర్తించినట్లుగాని విచారణ అనంతరం తేలిన పక్షంలో వారిపై అభిసంశన తీసుకోడానికి ఈ కౌన్సిల్‌కు అధికారం ఉంటుంది.

కౌన్సిల్ వార్షిక నివేదికలను పార్లమెంటు ఉభయ సభల ముందు ఉంచుతారు.

భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటి నియమించే అధ్యక్షునితోపాటు, రాజ్యసభ అధ్యక్షుడు లోకసభ స్పీకరు కాక ఈ కౌన్సిల్‌లో 25 మంది సభ్యులు ఉంటారు.

ఈ 25 మందిలో, వార్తా పత్రికల యాజమాన్యంలోగాని స్వంత పత్రికల నిర్వహణలోగాని సంబంధంలేనిఅరుగురు సంపాదకులతో సహా, వర్కింగ్ జర్నలిస్టులు 13 మంది ఉంటారు.

వారా పత్రికల యజమాన్యం లేదా మేనేజిమెంటు నిర్వహణతో సంబంధంగల వారినుండి అరుగురిని విద్యావ్యాయలేక సాంస్కృతిక రంగాలలో ప్రత్యేకానుభవం గల వ్యక్తులనుండి ముగ్గురు మరో ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఈ కౌన్సిల్‌లో ఉంటారు.

వారా పత్రికలలో వ్యాపార ప్రకటనలపై ప్రత్యేకించి స్థల పరిమితిని సంబంధించిన సమస్యకూడా నేటి సమావేశంలో వచ్చింది.

ఈ విషయాన్ని పరిశీలించ దానికి ప్రెస్ కౌన్సిల్ తగిన సూచన అన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ కాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి

శ్రీ కీర్తి చంద్రదేవ్ ఎన్నిక

శ్రీకాకుళం, ఏప్రిల్ 10

శ్రీ కీర్తి చంద్రదేవ్ (కాంగ్రెస్) శ్రీకాకుళం జిల్లాపరిషత్ వైస్ చైర్మన్‌గా నిన్న జరిగిన ఎన్నికలో ఎన్నికైనారు.

ఈయనపై పోటీచేసిన స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ యస్. జగన్నాథం మూడు ఓట్ల తేడాతో పోటీలో పడిపోయారు.

ఉన్నత సాంకేతిక విద్యార్హతలుగల అభ్యర్థులకు కమిషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

సైన్యంలోని సాంకేతిక విభాగాలలోను, ఇంజినీర్స్ దళం, సిగ్నల్సు దళం, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ వంటి సర్వీసులలోను అత్యవసర కమిషన్లను మంజూరుచేయటానికి నిర్ణయించినట్లు ఉన్నత సాంకేతిక విద్యార్హతలను కలిగిన అభ్యర్థులకు వారికిశిక్షణాకాలంలో 2వ లెఫ్టినెంట్‌గా తాత్కాలిక అత్యవసర కమిషన్లను మంజూరు చేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందని రక్షణ మంత్రిత్వశాఖ ఈ రోజున జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది వారు శిక్షణకు హాజరైన తేదీనుంచి లేదా భారతీయ సైనిక అకాడమీలో గాని, ఆఫీసరు శిక్షణా పాఠశాలలో గానీ కోర్సు ప్రారంభమైన తేదీ నుంచీ ఈ రెంటిలో ఏదిముందైతే ఆ తేదీ నుంచి ఈ కమిషన్లను వారికి మంజూరు చేస్తారని కూడా ఆ ప్రకటనలో వుంది. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసినమీదట ఈ తాత్కాలిక కమిషను అత్యవసర కమిషన్‌గా మార్పుపడుతుంది.

ఆ పత్రికా ప్రకటనలో యింకా యిలా వుంది. ఎప్పటికప్పుడు నిర్ణయించి సాంకేతిక అర్హతలుగల అభ్యర్థులకు, వారు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినమీదట రెండు సంవత్సరాలు ముందుమంచి ఈ కమిషన్‌ను మంజూరు చేస్తారు. శిక్షణ సమయంలో తాత్కాలిక అత్యవసర కమిషన్ మంజూరు చేయబడిన వారిని కూడా దీనిలో చేరివుంటుంది. సీనియారిటీ, ప్రమోషన్, జీతంలో ఇంక్రిమెంటు మొదలైన వాటిలోసమానే ఈ కమిషన్లు రెండు సంవత్సరాలు ముందు నుంచి మంజూరు చేయటమౌతుంది.

అయితే పై నిర్ణయం ప్రకారం శిక్షణాకాలంలో తాత్కాలిక అత్యవసర కమిషన్లు, మంజూరు చేయబడిన సాంకేతిక పట్టభద్రులు వారు తోజనం వసతి. యితర వాటిలోనూ సమానత్వం కల్పించబడే కేంద్ర ప్రభుత్వం డబ్బు చెల్లించవలసి వుంటుంది.

పాకిస్తాన్ లావోదళాలలో ఉత్తర వియత్నాం కమ్యూనిస్టులు

అరోపణలపై దర్యాప్తు

జరపాలనిలావోస్ ప్రధానిఅభ్యర్థన

వియెంటియేన్, ఏప్రిల్ 10

లావోస్‌లోని పథేట్ లావో పక్షం పై నిరసనలు రెండింటిలో ఉత్తర వియత్నాం కమ్యూనిస్టులు ఉన్నారని తటస్థ పక్షంచేసిన అరోపణపై వెంటనే దర్యాప్తు జరపించవలసిందిగా లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నా ఫౌమా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌ను కోరారు.

వ్యాపార సంస్థల్లో చేరిన రిటైర్డ్ అధికారులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

అఖిల భారత ప్రభుత్వోద్యోగ శ్రేణులలో (ఆలిండియా సర్వీసెస్) పనిచేసిన ఉద్యోగం నుంచి విరమించుకొన్న వారిలో 80 మంది వ్యాపార సంస్థల్లో చేరారు. అంటే, 1961 లో 17 గురు 1963 లో 18గురు చేరారు. లోక్‌సభలో ఇవాళ దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ విషయం తె

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 41255
100 కిలోగ్రాముల మూకరం
బుధవారం 10-4-1963

సన్నబియ్యం కొ:	56-00	58-00
సన్నబియ్యం పా:	68-00	71-00
దొడ్డు బియ్యం	49-00	54-50
వరంగల్ మార్కెట్		
ఫైన్	75-00	81-00
అక్కుళ్ళు కొ:	49-00	52-00
19 నెం బి:	53-00	56-00
24 నెం బి:	34-00	35-00
యం. కె. కె.	63-00	64-00
కుసుమ బి:	59-00	60-00
ఢిల్లీ రోగాలు	62-00	68-00
కె. 12 బి:	59-00	60-00
తెల్ల రోగాలు	48-00	46-00
చట్టి " 2 రు:	29-00	32-00
పచ్చ "	88-00	94-00
పసుపు	138-00	140-00
పెద్ద కందులు	59-00	62-80
ఎర్ర కందులు	54-00	56-50
పెసలు	45-00	47-50
మినుములు	69-00	78-00
సెనగలు	42-00	44-00
ఉలవలు	26-00	28-26
తెల్లం	71-00	80-00
మిర్చి	180-00	270-00
చింతపండు కొ:	52-00	90-00
ఉల్లిగడ్డ	18-00	20-00
గోధుమలు బి:	55-00	65-00
ఎర్ర గోధుమలు		
మక్క	49-00	55-00
కుసుమలు	42-00	44-00
నువ్వులు	85-00	105-00
యిలాతి పలుకు	62-00	70-00
పెద్ద యిలాతి	92-00	93-00
అముదాలు	57-00	58-50
వత్తిగింజలు	34-50	37-50
మాసె	15-75	
పెద్ద కందిపప్పు	78-00	80-00
చిన్న కందిపప్పు	70-00	72-00
మినుప పప్పు	98-00	100-00
పెసర పప్పు	69-00	66-00
సెనగ పప్పు	51-00	53-00
పిరి సెనగ పప్పు	63-00	65-00
అంక పప్పు	50-00	51-00
ధనియాలు	55-00	53-00
ఇలాతి కాయ	....	....

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 10

బులియన్ వెండి రెడి	286-00
నూనె గింజలు రెడి	
వేరుసెనగ పెద్దది	42-50
నిజాం	48-00
కొరమాండల్ రెడి	44-00
నూనె గింజలు (వాయిదా)	
ఆవిసె పెద్దది	35-00
" చిన్నది	33-00
ఆముదాలు (మద్రాసు)	31-75
" పెద్దది	30-75
వేరు శనగ మాసె	16-75
ఆవిసె మాసె	18-70
కొబ్బరి మాసె	27-50
ఆముదం (మొదటి రకం)	13-30
" (రెండవ రకం)	12-85
పుదీన	105-00
పాదరసం	2400
కర్పూరం	14-59
లవంగాలు	805-00
మిరియాలు	147-00
రాగిగుగ్గు	570-00
సీసం	184-00
తగరం	270-00
అర్జీలిక్	150-120

రక్షణనిబంధనల క్రింద నిర్బంధిత. లు

కోర్టుల్లో హాజర్ పరచాలని ఆదేశం

మద్రాసు, ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

రక్షణనిబంధనలక్రింద నిర్బంధించబడి సేలం సెంట్రల్ జైలులో ఉంచబడిన కమ్యూనిస్టు నాయకులు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆనందన్ నంబియార్ శ్రీ కె. టి. తంగమణి ఏప్రిల్ 15వ తేదీనాడు కోర్టులో స్వయంగా వారిని విచారించడానికిగాను హాజర్ పరచవలసినదిగా మద్రాసు హైకోర్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సేలం జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశించారు

తమను విడుదల చేయడమో లేదా తమపై విధించిన నిర్బంధాలను రద్దు చేయడమో ఈ రెండింటిలో ఏదోఒకటి చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పదకొండు కమ్యూనిస్టు నాయకులు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను పురస్కరించుకొని హైకోర్టుపై ఇదేశం జారీ చేసినది.

శ్రీ ఆనందన్ నంబియార్ తమ పిటిషన్‌లో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున తమ నియోజకవర్గపు ఓటర్లకు తాము నిర్బంధంలో ఉన్న కారణంగా తమ సేవలను వినియోగించుకునే అవకాశం లేకుండా పోతున్నదని అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో పాల్గొనడానికి తమకు అనుమతివ్వాలని ఆయన కోరారు.

శ్రీ తంగమణి మద్రాసు డాక్టేలర్ కోర్టు సమావేశంలో పాల్గొనడానికి వీలుగా తమపై విధించిన నిర్బంధాలను రద్దు చేయాలనికోరారు

ఇండియాకు పశ్చిమ రాజ్యాల సైనిక సహాయం: మాక్నమారా చర్చలు

ఫ్రాన్స్‌తో

లండన్, ఏప్రిల్ 10

అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మాక్నమారా నేడు ఇక్కడికి వచ్చిన వెంటనే, బిటిష్ వలస వ్యవహారాల మంత్రి డంకన్ శాండ్స్‌ను కలుసుకుని ఇండియాకు పశ్చిమ రాజ్యాల సైనిక సహాయం సమస్యపై చర్చలు ప్రారంభం చేసారు.

సైనా దురాక్రమణదృష్ట్యా ఇండియాకు సైనికసహాయం అందడంపై అమెరికా బ్రిటిష్ ప్రభుత్వాల అభిప్రాయాలను శ్రీమాక్నమారా శ్రీశాండ్స్‌తో చర్చిస్తారు.

శ్రీ జె. వి. పత్రికాగోష్ఠి

(1వ పేజీ తరువాయి)

కొట్టుకున్నట్టు శ్రీ నరసింగరావు తెలిపారు విద్యుచ్ఛక్తి సరఫరాకై దరఖాస్తు పెటుకొన్న ఏ పార్టీకి ఇంత వరకూ నిరాకరించడం జరగలేదని ఆయన అన్నారు.

పరిశ్రమల కొరతవల్ల ఉత్పత్తి తగినంత లేకపోయినప్పటికీ, కొన్ని కొన్ని సమయాలలో అదనంగా విద్యుచ్ఛక్తి సరఫరాచేయడంద్వారా కొరతను తట్టుకోవడం జరుగుతున్నదని ఆయన అన్నారు ఉదాహరణకు రాత్రి గం. 10ల నుండి ఉదయం గం॥ 6ల వరకూ, ఉదయం గం॥ 10ల నుండి సాయంత్రం గం॥ 2ల వరకూ పరిశ్రమలకూ, ఇతర వాటికి అదనపు సరఫరా చేస్తున్నాము.

తృతీయ ప్రణాళికాంతానికి 500 మెగావాట్లు కొరత

తృతీయ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో 500 మెగావాట్లు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడవచ్చని, అయితే తలపెట్టిన పథకాలన్నిటినీ అమలుపరచే పక్షంలో ఆకొరత తీర్చడం కష్టంకాదని ఆయన అన్నారు.

నూతన పథకాలు

మాచ్ ఖండ్ జలవిద్యుత్పథకం క్రింద వచ్చే జూన్‌కల్లా అదనంగా 10 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతుందని ఆయన అన్నారు అవరకమండి ఇప్పటికే 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది

భద్ర జల విద్యుత్పథకంక్రింద విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలను రాబోయే ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్కదానికి 9 మెగావాట్ల ఉత్పాదకశక్తి గల కేంద్రాలు వచ్చే నవంబరునెలాఖరుకల్లా ప్రారంభిస్తారు

నెల్లూరు థర్మల్ కేంద్రం

80 మెగావాట్ల ఉత్పాదకశక్తి గల నెల్లూరు థర్మల్ కేంద్రం 1964 జూన్ నెలలో పని ప్రారంభించవచ్చని భావిస్తున్నారు.

60 మెగావాట్ల జనరేటర్లు రెండు రామగుండం వద్ద ఏర్పాటు చేస్తారు. వస్తున్నవున్నర మెగావాట్ల ఉత్పాదకశక్తిగల కొత్త జనరేటర్‌ను ఒక వీరాదిలో అక్కడ నెలకొల్పుతారు.

ఇదిగాక, ఒక్కొక్కదానికి 10 మెగావాట్ల ఉత్పాదకశక్తిగల గ్యాస్ టర్బయిన్ కేంద్రాలను రెండిటిని వచ్చే అక్టోబరు కల్లా నగరంలో నెలకొల్పుతారు. నిజామ్‌సాగర్ జలవిద్యుత్పథకం క్రింద వచ్చే ఆరు నెలలలో అదనంగా 6 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తారు

నిజామ్‌సాగర్ పథకం క్రింద అదనంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడం వల్ల జంటనగరాలలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మెరుగు పడుతుందని శ్రీ నరసింగరావు అన్నారు. పంపిణీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించడం ద్వారా కూడా నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

కొత్త లైనులు

భారీ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలు చాలావు అన్నీ రాష్ట్రానికి

'కొలంబో రాజ్యాలకు కొత్త విజ్ఞప్తి చేయలేదు'

విదేశాంగశాఖప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి.టి.ఐ.)

కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించేటట్టుగా సైనాకు నచ్చచెప్పవలసిన చాని ఆ రాజ్యాలకు ఇండియా కోరినదని వచ్చిన వార్తలు వాస్తవం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఇక్కడ ఖండించారు.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించేటట్టు సైనాకు నచ్చచెప్పడానికి యత్నించే పని ఇండియాది కాదని ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనలకు సైనా ఆమోదించక పోవడంవల్ల ఏర్పడిన పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత ఆ రాజ్యాలదేనని ఆయన వివరించారు

ఇండోనేషియా, కాంబోడియా రాజ్యాలను సైనా అధ్యక్షుడు చందన్ సున్న విషయం ఇండియాకు సుగ్రాహ్యమేనని. అయితే పెకింగ్ ప్రభుత్వాన్ని ఖండించే నిమిత్తం ఆదేశాలకు భారత ప్రతినిధివంపే ఆలోచనలేదని ఆయన అన్నారు.

హద్దులలో ఉన్నందువల్ల సుమారు 20 శాతం విద్యుచ్ఛక్తి వృథా అవుతున్నదని ఈ వృథానుఅరికట్టే నిమిత్తం ప్రస్తుతం ఉన్న 33 కిలోవాట్ల లైనుల స్థానే 66 కిలోవాట్ల లైనులనూ 66 కిలోవాట్ల లైనుల స్థానే 132 కిలోవాట్ల లైనులనూ వేయాలని నిర్ణయించినదని ఆయన అన్నారు. ఒంగోలు నెల్లూరులమధ్య 132 కిలోవాట్ల లైనుకు ఏర్పాటు పూర్తిఅయింది.

ఏలేరునుండి విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కొత్తగూడెం, నాగార్జునసాగర్ శ్రీశైలంలకు 220 కిలోవాట్ల లైనులు వేస్తారు.

విద్యుచ్ఛక్తిని దొంగతనంగా వాడుకొంటుండడం వల్ల ఉత్పత్తిలో రెండు మూడు శాతం విద్యుచ్ఛక్తి నష్టమవుతున్నదని దీనినిఅరికట్టే నిమిత్తం ప్రత్యేక దళాలను ఏర్పాటుచేయాలనుకుంటున్నట్టు ఆయన తెలిపారు. దీనికి గాను ప్రస్తుత శాసనాలను సవరించ వలసిన అవసరం ఉందేమో కూడా పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే కార్యక్రమంలో తృతీయ ప్రణాళిక లక్ష్యాన్ని ఈ వరకే సాధించడం జరిగింది తెలంగాణా రెవిన్యూమిగులు సహాయంతో ఈ ప్రాంతంలోని మరికొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తిసరఫరా చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమంపై అధికవ్యయమవడం వల్ల బోరుకు గత సంవత్సరం, 180 అతుల నష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు. బోరుకు బదలీచేసిన అస్తిపై వడ్డీరేటును తగ్గించవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

శ్రీ సంజీవయ్య ప్రకటన

(1వ పేజీ తరువాయి)

లలో కాంగ్రెసు పార్టీ నియమావళులలో సమన్వయత్వం లేనటున్నదని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

కార్యవర్గ సభ్యులను నామినేట్ చేసే అధికారం అధ్యక్షునికి లేదాపార్టీ వాయకునికి ఇచ్చే సంప్రదాయం ఉందని ఒక విలేఖరి అనగా ఏ సంప్రదాయం ఉన్నా ఏ. ఐ. సి. సి పర్యుత్పత్తి అలరుమడలేనని ఆయన అన్నారు.

అసెంబ్లీ విభాగానికీ సంస్థా విభాగానికీ మధ్య సమన్వయం

అసెంబ్లీ పార్టీ విభాగానికీ సంస్థా విభాగానికీ మధ్య సంపూర్ణ సమన్వయం ఉండటం ఎంతైనా అవసరమని. ముఖ్య సమస్యలపై చర్చలు జరపడానికి పి సి సి అసెంబ్లీ పార్టీ కార్యవర్గం సమయానుసారవేళాలు జరగడం ఎంతైనా మంచిదని శ్రీ సంజీవయ్య సూచించారు. ఇట్టి సమన్వయాన్ని అభివృద్ధి పరచడానికిగాను వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులను కలుసుకొంటున్నానన్నారు. పి సి సి అధ్యక్షులు కూడా ఇదే విధంగా మధ్యమ్యా శాసన సభ్యుల్ని కలుసుకొంటూ ఉండాలన్నారు,

కాంగ్రెస్ మూలసూత్రాలకు వ్యతిరేకంగా కొందరు బాధ్యతగల కాంగ్రెసువాదులు మాట్లాడుతూ ఉండడాన్ని గూర్చి తెలుపుతూ ఆట్టి వ్యక్తులు ఆంధ్రప్రదేశ్‌లోకూడా కొందరు ఉన్నారని సంజీవయ్య చెప్పకోవడానికి వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని సంజీవయ్యగారు ఇంకా కొన్ని వస్తున్నాయని అన్ని వచ్చినతరువాత నిర్ణయంచేయడంజరుగుతుందని ఆయన అన్నారు.

ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ జగజీవన్‌రావు చండీకి ఈ వ్యవహారాన్ని చూస్తున్నారని తనకు కేవలం వివరాలు తెలియదని ఆయన అన్నారు

ఉపఎన్నికలకు పార్టీ పరిశీలకులు

ఉపఎన్నికలసందర్భంలో ఎవరైనా కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినట్లయితే అట్టి వ్యక్తులను గురించి ఏ ఐ సి.సి. కి తెలియజేయడానికి ప్రత్యేక పరిశీలకులను పంపుతున్నట్టు కూడా ఆయన తెలియజేశారు,

"స్వతంత్రపార్టీ సానుభూతిపరులు కాంగ్రెస్‌నుండి పైదొలగాలి"

స్వతంత్రపార్టీ దృక్పథం ఉన్న వ్యక్తులు కాంగ్రెస్‌లో వుంటూ స్వతంత్రపార్టీ అభ్యర్థులకుఅనుకూలంగా పని చేయడం ఆశ్చర్యకరమని ఇట్టి వ్యక్తులు కాంగ్రెస్‌నుండి పైదొంగడం వారికే శ్రేయస్కరం అన్నారు శ్రీ సంజీవయ్య

కాంగ్రెసేతర శాసన సభ్యుల ప్రవేశ సమస్య

కాంగ్రెస్‌లో ప్రవేశించ గోరుతున్న కాంగ్రెసేతర శాసన సభ్యులకు తీసుకొనే విషయం పి.సి.సి. లో చర్చించవలసి ఉంటుందని అంటూ శాసన సభా పార్టీ నిబంధనలు ప్రకారం పార్లమెంటరీ బోర్డు సిఫారసు మాత్రమే చేయవచ్చునని శ్రీ సంజీవయ్య అన్నారు.

తిరుగుబాటు చేసిన కాంగ్రెసువాదులపై అంత గడువు పూర్తయిన తరువాతనే వారి పునః ప్రవేశ సమస్యను గురించి ఆలోచించ వచ్చునని ఆయన అన్నారు.

శ్రీ జె.వి పార్టీ సభ్యుడుగా ఉండ వచ్చునా?

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ వంటి ఆదాయం వచ్చే పదవిపైనున్న వారిని కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా ఉండనియ వచ్చునా లేదా అన్న విషయం పరిశీలించవలసి ఉంటుందని శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు.

భారీ గ్రామ పరిశ్రమల కమిషన్ చైర్మన్ పార్టీ సభ్యుడుగాఉండవచ్చునా అని ప్రశ్నించగా అదివేరు; భారీ కమిషన్ కాంగ్రెసు సంస్థకు సంబంధించిన ఒక అంశం వంటిది అన్నారాయన,

చౌఎన్-లై బెదరింపు

(1వ పేజీ తరువాయి)

ప్రారంభించ జేయలేక పోయినప్పటికి పరిస్థితి ఉద్రిక్తంగ తయారుకాదు.

కాని ఇండియా సైనికాశీలేసిన ప్రాంతాలలోనే సేనలను పంపినట్లయితే వెంటనే ఉపసంహరించుకోవాలని కొలంబో రాజ్యాలు చేసిన సలహాను పెడచెవిని పెట్టినట్లయితే అప్పుడు పరిస్థితి నిజంగానే ఉద్రిక్తం అవుతుంది. మా ఆత్మ రక్షణ హక్కు మాకుఎప్పుడు ఉండనే ఉంది అని చౌ అన్నారు.

టిబెట్‌లో సేనల సమీకరణపై మౌనం

టిబెట్‌లో చైనా సేనలను సమీకరిస్తున్నదని ఇండియా చేసిన ఆరోపణను ఖండించకుండా చౌ ఎన్. లై దేశంలో సైన్యాన్ని సమీకరించడానికి "విదేశాలలో సహాయం అడుక్కోడానికి" బహుశా ఈ వదంతులను ప్రచారం చేసి ఉండ వచ్చునని చౌ అన్నారు

ఈ కారణమేదో చెప్పి సైనా భారీ చేసిన పాత్రంతాలను ఆక్రమించుకోడానికి ఇండియా యత్నిస్తుండవచ్చునని అని కూడా అన్నారు.

ఉప్పందాలు కుదుర్చుకున్న అన్ని దేశాలలో బర్మా పాకిస్తాన్, నేపాల్, భూటాన్ మంగోలియాలతో సైనా ఉదారంగా వ్యవహరించినదని చౌ అన్నారు.

ఇటీవల ఒప్పందంవల్ల పాకిస్తాన్‌కు 755 చదరపుమైళ్ళ ప్రాంతం లభ్యమైనదని అయన అన్నారు.

సవరణ

హైదరాబాదు, ఏప్రిల్ 10

నగరంలోనివివిధప్రాంతాలలో బ్రాట్ డోర్ షూటింగ్ జరుపుకోవడానికి పోలీసుశాఖనుండి అనుమతిలభించడంలో జాప్యం జరిగినట్టుగా "చదువుకున్న అమ్మాయిలు" నిర్మాత శ్రీ డి. మధుసూధనరావు అన్నారని ఆ చిత్ర సమితులో పొరపాటున ప్రచురించడం జరిగింది వారికా ఆక్షేపణ పబ్లిక్ వర్క్స్ శాఖవట్ల ఉన్నదికాని పోలీసు విషయంలో కాదని గమనించ ప్రార్థన ఈ పొరపాటుకు చింతిస్తున్నాము

—యిటర్.

గమనిక

మొన్న 2వ పేజీలో "వర్తమానం" అనే శీర్షికక్రింద ప్రచురిత మైన "స్త్రీలు లేని ప్రపంచంలో జీవితం...." అనే వ్యాసం "క్రిటిక్" గారు వ్రాసినదని గమనించ ప్రార్థన.

—యిటర్

కార్మిక గృహ నిర్మాణ పథకాలకు సబ్సిడీ క్రింద రాష్ట్రానికి 4 లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

పరిశ్రమలలోని కార్మికులకు గృహ వసతి కల్పించడానికి నిర్ణయించిన సబ్సిడీ కార్యక్రమం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏడు రాష్ట్రాలకు రు. 97.11.4 4 మంజూరు చేసింది

ఇందులో రు. 29,10,260 గ్రాంటు రూపంలో మరి రు. 67,88,144 ఋణాల రూపంలోనూ ఇచ్చారు. పిటల్లో పెద్ద మొత్తం బీహార్‌కి లభించింది తరవాత వరుసగా జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన మొత్తం రు. 3,98,71 1952 లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినది మొదలు 1,55,500 ఇళ్లు కట్టడానికి 52 కోటి 76 లక్షల రూపాయలు ఇచ్చారు. లక్ష 27 వేల యిళ్లు ఇప్పటికి తయారయినాయి.

ఈ ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పరిశ్రమల యజమానులకూ గృహ నిర్మాణ సహకార సంఘాలకూ, కార్మికుల సహకార సంఘాలకూ అందచేస్తున్నారు.

నిరాయుధీకరణ మహాసభ వాయిదా

జనీవా, ఏప్రిల్ 10 (ఏ యస్ పి.)

నిరాయుధీకరణ మహాసభ సమావేశాన్ని రేపటినుండి మే పదవ తేదీవరకు వాయిదా వేయాలని మహాసభ తీర్మానించింది

ఈస్టర్ శెలవులు మేడేను పురస్కరించుకొని పశ్చిమ రాజ్యాల అభ్యర్థనపై మహాసభను వాయిదా వేశారు

ఒక వారంరోజులపాటు మాత్రం విరామం ఇవ్వవచ్చునని సోవియట్ యూనియన్ కోరింది ఎనిమిది తటస్థ రాజ్యాలు కూడా కొంచెం దీర్ఘకాలం వరకు మహాసభను వాయిదా వేయాలన్నారు.

సర్వజనామోదమైన అభిప్రాయాన్ని జాను కూడా సమర్థిస్తున్నట్టు సోవియట్ యూనియన్ ప్రకటించింది.

లావోస్‌లో శాంతి

(1వ పేజీ తరువాయి)

గుండేవియాతో పోలెండ్ రాయబారి నేడు సమావేశమయారు.

అమెరికా లావోస్ రాయబారులు శ్రీ టి ఎ ప్రైమిసర్ మరియు శ్రీ గుండేరియాను కలుసుకొన్నారు

ఇండియాగా ప్రతిపాదనలపై జనీవా మహాసభ సహకార్యాలయమండి ఇంకా సమాధానం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

రక్షణనిధి సహాయార్థం ఫుట్‌బాల్ పోటీ

హైదరాబాదు యంగ్స్టర్స్‌పై మోహన్ బాగన్ జట్టు గెలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ఎ. యస్. యస్)

జాతీయ రక్షణనిధి సహాయార్థం గోషామహాల్ స్టేడియంలో జరిగిన ఎగ్జిబిషను ఫుట్ బాల్ పోటీలో మోహను బాగనుజట్టు 6-0 గోలులతో హైదరాబాద్ యనిగ్ స్టర్స్ జట్టును ఓడించింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ యస్. యం. శ్రీ నగేశ్ ఈ పోటీని కొంతసేపు తిలకించారు.

గృహలక్ష్మి
అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము
జెమినీ పిక్చర్స్
ఇప్పుడు ప్రదర్శింపబడుతోంది
ప్యాలెస్-హైదరాబాద్
రోజు 3 ఆటలు 3-30, 6-30, 9-30
అజంతా-సికిందరాబాద్
రోజు 2 ఆటలు : 6-30, 9-30
నిర్మాత .... ఎస్. ఎస్. వాసన్
దర్శకత్వం.... కిషోర్ సాహు
సంభాషణలు....పండిట్ ముఖ్ రాంశర్మ
పాటలు .... షకీల్
సంగీతం .... రవి
ముఖ్య జిల్లా కేంద్రాలలో కూడా ప్రదర్శితమవుతున్నది

రేపే మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల!
పుష్పా పిక్చర్స్ వారి
తాజ్ మహల్
(ఈస్ట్‌మన్ కలర్)

వీరాభాయ్ ప్రదీప్ కుమార్, జమీల్, రెహమాన్ జీవన్ వీణ, బాలం ముబారక్ మీర్జాముష్‌రాఫ్, హెలెన్, మీనూముంతాజ్
దర్శకత్వం ఎమ్. సాదిక్ | సంగీతం రోషన్ | పాటలు సాహిర్
ప్రభాత్-హైదరాబాద్ అలంకార్-సికిందరాబాద్
రేపు శని ఆదివారం రెండుథియేటర్లలో 4ఆటలు 12-30, 3-30, 6-30, 9-30
రెండు థియేటర్లలో మినీటును ముందుగా పగలు 11-00 మొదలు 1-00 మధ్య, తిరిగి మామూలు ఆటల సమయాలలోను బుక్ చేసుకోండి
ప్లేట్-భారంగాబాద్ -విజయ రిలీజ్-

పోషకులకు గమనిక : రేపటినుంచి ఆదివారం 14వ తేదీవరకు రెండు థియేటర్లలో ఉదయం ఆటలు గలవు.
అన్నపూర్ణావారి
చదువుకున్న అమ్మాయిలు

నిర్మాత డి. మధుసూధనరావు | దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు | సంగీతం ఎస్. రాజేశ్వరరావు
పాత్రధారులు : నాగేశ్వరరావు సావిత్రి, కృష్ణకుమారి ఇ. వి పరోజ, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం శోభన్ బాబు.
నేడు రెండు థియేటర్లలో 3 ఆటలు : 2-30. 6-15. 9-30
దీపక్ మహల్-హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు : 11-30, 2-45, 6-00, 9-30
అంజలి-సికిందరాబాద్
శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు : 10-30, 2-30, 6-15 9-30
రు. 2-50 తరగతికి అంజలి థియేటరులో ఎడ్వాన్స్ బుకింగ్ పగలు 9-00 మొదలు 6-00 వరకు. ఈరోజు 6-00 గంటల మొదలు 8 గంటలవరకు గలదు.
శ్రీనివాస్-వరంగల్ రేపటినుంచి : పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్
— నవయుగ —

గోషామహాల్ స్త్రీ అపహరణ కేసులో నిందితులకు జామీన్ నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 10

గోషామహాల్ స్త్రీ అపహరణ కేసులో ఐదుగురు నిందితుల తరపున పెట్టిన జామీను ధరఖాస్తును 7 వ నగర మేజస్ట్రేట్ శ్రీ మహమ్మద్ జమాలుద్దీన్ నేడు నిరాకరించారు.

పందర్భ పరిస్థితులు, ప్రాసిక్యూషన్ వారు వివరించిన అంశాల దృష్ట్యా నిందితులకు జామీన్‌ను నిరాకరిస్తున్నామని, ఆయన తమ ఉత్తరువులలో పేర్కొన్నారు.

కేసులోని ఐదుగురు ముద్దాయిలు నేడు కోర్టుకు హాజరైనారు.

పరారీలో ఉండి నిజామాబాద్‌లో గత ఆదివారంనాడు అరెస్టు అయిన ఆలీఖాన్ ఉమర్ వరఫ్ అలీ పహాల్వాన్‌పై పోలీసులు సప్లిమెంటరీ ఛార్జ్ షీటును దాఖలు చేశారు.

కైజర్, ఆలీపహాల్వాన్‌లు, శ్రీమతి రోషన్ ఖాన్‌ను ఎత్తి కారులో పడవేసారని, ఆలీపహాల్వాన్ వెనుకచిక్కి ఆ తరువాత పరారి అయినాడని పోలీసులు తమ అభియోగంలో పేర్కొన్నారు.

నిందితులలో ఒకరైన మహమ్మద్ యూసుద్దీన్ బాలికి గాయం తగిలినందున అతనిని కూర్చోనడానికి మేజస్ట్రేటు అనుమతించారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు రామానందర్ సింగ్ తరపున శ్రీ షరీఫ్ మహమ్మద్ మిగిలిన నలుగురి తరపున శ్రీ మహమ్మద్ హుస్సేన్ హాజరైనారు.

ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ హనుమంతరావు పాండవ్ హాజరైనారు.

రామచందర్ ప్రోత్సాహంతోనూ ఉమ్మడి ఆశయంతోనూ మిగిలిన నలుగురు ముద్దాయిలు సదరు రామచందర్ సింగ్ "లైంగిక" వాంఛనుతీర్చే నిమిత్తం, రోషన్ ఖాన్‌ను బలవంతంగా అపహరించారని ప్రాసిక్యూషన్ వారు ఆరోపించారు.

కేసుకు సంబంధించిన దర్యాప్తు పూర్తి అనందున సాక్షాధారాలను ముద్దాయి తారుమారు చేస్తాడన్న భయానికి తావులేదని, కనుక అతనిని తెయిలుమీద విడుదలకు అనుమతి నివ్వాలని, నిందితుడు రామచందర్ సింగ్ తరపున వ్యాజ్యవాది శ్రీ మహమ్మద్ షరీఫ్ వాదించారు.

మేజస్ట్రేటు జామీన్ ధరఖాస్తును నిరాకరిస్తూ నిందితులను విడుదల చేస్తే, ప్రాసిక్యూషన్ సాక్షులను బెదిరించి సాక్ష్యాలను మారుమాట చేస్తారని, అంతేగాక వీరు పరారీ అవడానికి కూడా అవకాశం ఉందని, అన్న ప్రాసిక్యూషన్ వారి వాదం సరియైనదే నని పేర్కొన్నారు.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the 'Deccan Chronicle' Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. L.M.E. Editor: Gora Sastry.